## ట్రంప్ రిసార్ట్‌లోకి చొరబడిన సాయుధుడు

**అప్రమత్తమైన యూఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు**

**దుండగుడిని కాల్చి చంపిన ఏజెంట్లు**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగో రిసార్ట్ వద్ద ఆదివారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.


మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## గ్లోబల్ పవర్‌గా భారత్..

**ప్రధాని నరేంద్ర మోదీ నా మిత్రుడు**

**'హెక్సాగన్' కూటమిలో ఇండియా కీలకం**

**ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు**

ఇజ్రాయెల్ ప్రధాని బెన్యామిన్ నెతన్యాహు ఆదివారం భారత్‌పై ప్రశంసల కురిపించారు.

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 349 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:26 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# కాంగ్రెస్ వ్యవహార శైలి దేశ అభివృద్ధికి ఆటంకం

'షర్ట్‌లెస్ ప్రొటెస్ట్'పై కాంగ్రెస్ మిత్రపక్షాలే స్పందించాయి

వారు కూడా కాంగ్రెస్ తప్పిదాల బారిన పడ్డారు

మీరట్‌లో భారీ ప్రజాసభలో ప్రధానమంత్రి ప్రధాని మోదీ

దేశంలోనే తొలి హైస్పీడ్ మెట్రోను ప్రారంభించిన ప్రధాని

దిల్లీలో నిర్వహించిన ప్రపంచస్థాయి ఏఐ సదస్సును కాంగ్రెస్ పార్టీ మురికి, సిగ్గులేని రాజకీయాలకు వేదికగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శనలు చేయడంపై స్పందించిన మోదీ, దేశానికి ఆ పార్టీ నిజస్వరూపం తెలుసని, మళ్లీ బట్టలు విప్పాల్సిన అవసరం ఏంటని వ్యాఖ్యానించారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్‌లోని మేరఠ్ మెట్రో, నమో భారత్ కారిడార్‌ను ప్రారంభించారు. అలాగే రూ. 12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్ నాయకులు మోదీని ద్వేషిస్తారు. వారు నా నా సమాధిని తవ్వాలని చూస్తున్నారు. నా తల్లిని అవమానించడానికి కూడా వెనుకాడరు.

మిగతా 2లో..

# గోదావరి జలాలకు రాజకీయరంగు

గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై ఆయన పలు విమర్శలు గుప్పించారు.

- యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టుల పూర్తి
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి
- రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి చూపిస్తాం
- గడిచిన పదేళ్లలో అసంపూర్తిగా ప్రాజెక్టులు
- పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదు
- గత పాలకులు సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం
- కాళేశ్వరం ప్రాజెక్టు కళ్లెదుటే కుప్పకూలిపోయింది
- ఎంతో గొప్ప ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి



తెలంగాణ రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ రాబోయే రెండేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆదివారం ఆయన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద ఉన్న జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని స్వయంగా సందర్శించారు. అక్కడ గోదావరి నదిపై నిర్మించిన బ్యారేజి, దేవాదుల పంప్ హౌస్, ఇంటెక్ వెల్ ప్రాంతాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో నిధులు, నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ గత పాలకులు సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఎంతో గొప్ప ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కళ్లెదుటే కుప్పకూలిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, నిధుల కొరత లేకుండా చూస్తూ దేవాదుల సహా అన్ని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. దేవాదుల ప్రాజెక్టు పరిశీలన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. గోదావరి నది వ్యూ పాయింట్ వద్ద ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని, అక్కడ ఉన్న

మిగతా 2లో..

# మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు

దేవ్‌జీతో పాటు లొంగిపోయిన 16 మంది మావోయిస్టులు



మావోయిస్టు పార్టీకి వరుసగా కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, ఆ పార్టీకి చెందిన అగ్రనేత దేవుజీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గత కొంతకాలంగా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కేంద్రంగా భద్రతా బలగాలు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తుండటంతో, మావోయిస్టు అగ్రనేతలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో కర్రెగుట్ట తదితర ప్రాంతాల్లో జరిగిన భారీ ఆపరేషన్లతో మావోయిస్టు పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఇచ్చిన పిలుపు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాల

మిగతా 12లో..



## ఐఎన్ఎస్ అరిదమన్..

**భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర అస్త్రం**

**త్వరలో భారత నావికాదళంలోకి అడుగు**

సముద్ర జలాల్లో భారత అణు నిరోధక సామర్థ్యం అనూహ్యంగా పెరగనుంది. దేశీయంగా నిర్మించిన మూడో అరిహంత్-శ్రేణి అణు బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమన్' ఈ ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో నావికాదళంలోకి ప్రవేశించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఇది సముద్ర పరీక్షల తుది దశలో ఉందని రక్షణ రంగ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామం భారత నావికాదళ శక్తిని, ముఖ్యంగా ప్రతీకార దాడి

మిగతా 12లో..

## తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు అరెస్టు

**కామారెడ్డి, బాన్సువాడ పర్యటనను అడ్డుకున్న పోలీసులు**

తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తార్నాకలోని ఆయన ఇంటి దగ్గర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి మద్దతుగా బీజేపీ.. ఛలో కామారెడ్డి, బాన్సువాడకి పిలుపినిచ్చింది.

మిగతా 12లో..



# ఇండియాలో భారీ.. ఉగ్ర కుట్ర భగ్నం

8 మంది స్లీపర్ సెల్స్ అరెస్ట్

భారతదేశంలో భారీ ఉగ్రవాద కుట్రను జాతీయ భద్రతా సంస్థలు భగ్నం చేశాయి. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ, బంగ్లాదేశ్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయని భావిస్తున్న ఎనిమిది మంది అనుమానితులను అధికారులు అరెస్టు చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం, తమిళనాడు పోలీసులతో కలిసి ఈ ఆపరేషన్ చేపట్టింది. తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లా ఉత్తుకులి, పల్లడం, తిరుమురుగన్‌పూండి ప్రాంతాల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరిని అంతకుముందే అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో మిజానూర్ రెహమాన్, మహ్మద్ షబత్, ఉమర్, మహ్మద్ లిటన్, మహ్మద్ షాహిద్, మహ్మద్ ఉజ్జల్ ఉన్నారు.

వీరంతా బంగ్లాదేశ్ దేశస్తులు. నకిలీ ఆధార్ కార్డులు సృష్టించి, తమ గుర్తింపును దాచిపెట్టి తిరుప్పూర్‌లోని బట్టల ఫ్యాక్టరీలలో వీరు పని చేస్తున్నారు. ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా ఆన్‌లైన్‌లో వీరు పోస్టులు పెడుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అరెస్టయిన ఈ ఆరుగురు నిందితులను రైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఢిల్లీకి తరలిస్తున్నారు. దేశంలోని పలు నగరాల్లో వీరు రెక్కీ నిర్వహించినట్లు కీలక ఆధారాలు లభించాయి. తదుపరి విచారణ కోసం ఢిల్లీ పోలీసులు వీరిని కస్టడీలోకి తీసుకుని లోతుగా ప్రశ్నించనున్నారు.

మిగతా 12లో..

# మూసీ ముసుగులో రియల్ దందా



**అభివృద్ధి మాటున దందా కొనసాగిస్తున్నారు**

**కార్పొరేట్ సంస్థలకు మధ్య తరగతి ఇళ్లను కట్టబెట్టే కుట్ర**

**నోటీసులను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి**

**బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శ**

సీఎం రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుక రియల్ ఎస్టేట్ దందా ఉంటుందని బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. గతంలో ఫార్మాసిటీ, ఇప్పుడు మూసీ అభివృద్ధి పేరిట మీ భూములు అదానీ లాంటి వాళ్లకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నాడని మండిపడ్డాడు. మూసీ నది సౌందర్యాభివృద్ధి పేరుతో మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూల్చేసి ఆ ప్రాంతాలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే భారీ కుట్ర జరుగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేడు హైదరాబాద్ మధు పార్క్ రిడ్జ్ అపార్ట్ మెంట్‌వాసులతో సహా సమీప ప్రాంతాల బాధితులతో ఆయన సమావేశం నిర్వహించారు. అక్కడి నివాసులకు జారీ చేసిన ఇళ్ల ఖాళీ నోటీసులను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ద్వారా నది అందాలు పెంచడం కాకుండా, కేవలం రియల్ ఎస్టేట్ దోపిడీకి తెరలేపుతోందని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ పాలనలో మూసీ శుద్ధీకరణ కోసం

మిగతా 12లో..

## హార్వర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించనున్న సిఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి అరుదైన ఆహ్వానం అందింది. మార్చి 27న జరగనున్న 'ఏఐ పాలసీ సింపోజియం'లో ప్రసంగించాల్సిందిగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరం

ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది.

భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశర చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే ఉన్నాం. అనేకమంది మేధావులు మనచెంత ఉన్నారు. ఎఐ కి సంబంధించిన అనేక విషయాలను అంతర్జాతీయంగా గుర్తించిన నిపుణులు మనవాళ్లలో ఉన్నారు. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే అవుతుంది. సవాళ్లను గుర్తించి, అందుకు సమాధానాలను వెతుక్కునే సమయమిది. ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడుతుందని అంటున్నారు. 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఎఐ సదస్సులో ఇదే విషయం చెప్పారు. కొత్త సాంకేతికతను భారత్ ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటోంది. ప్రతిభావంతులకు స్వర్గధామంగా భారత్ ఉంది. ఏఐ కేంద్రంగా ఇండియా మారుతోంది. ఏఐ అనేది ఓ పరివర్తన శక్తి. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుంది. ఏఐ అనేది యువత, భారత్‌కు కొత్త విశ్వాసం, ఆస్తిగా ఉంది. తొలినాళ్లలో ఏఐపై అనేక సందేహాలు వచ్చాయి. కానీ ఇప్పుడు ఏఐని యువత ప్రయోజనకరంగా ఉపయోగిస్తోంది. వివిధ రంగాల సమస్యలకు ఏఐ పరిష్కారం చూపుతోందని మోదీ తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నాయి. మన దేశంలో ఈ రంగ అభివృద్ధి కోసం ఇప్పుడిప్పుడే పరిశోధనలు మొదలయ్యాయి. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను రూపొందించాల్సి ఉంది. దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగిం చుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్సిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. అన్నింటికి మించి నిరుద్యోగానికి సవాల్‌గా మారిన ఐఎని ఎలా అధిగమించాలన్న దానిపై ప్రయత్నాలు జరగాలి.

## గ్లోబల్ పవర్‌గా భారత్..

భారత్‌ను ;గ్లోబల్ పవర్'గా అభివర్ణించిన ఆయన, రానున్న రోజుల్లో మధ్యప్రాచ్యం, ప్రపంచ రాజకీయాలను శాసించే ఆరు దేశాల కూటమి 'హెక్సాగన్' కూటమిలో భారత్ అత్యంత కీలక పాత్ర పోషించబోతోందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తన మిత్రుడని పేర్కొన్న నెతన్యాహు, మధ్యప్రాచ్యం చుట్టూ ఏర్పడబోయే 'హెక్సాగన్' కూటమిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. ఫిబ్రవరి 25 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్న నేపథ్యంలో నెతన్యాహు చేసిన ఈ కామెంట్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. నెతన్యాహు తన దౌత్య దార్శనికతను వివరిస్తూ, మధ్యప్రాచ్యం చుట్టూ ఆరు శక్తులతో ఒక కూటమిని ప్రతిపాదించారు. దీనిని ఆయన 'హెక్సాగన్' (షడ్భుజి)గా అభివర్ణించారు. ఈ కూటమిలోని దేశాలు భారత్, అరబ్ దేశాలు, ఆఫ్రికా దేశాలు, మధ్యధరా దేశాలు, ఆసియాలోని ఇతర దేశాలు, ఇజ్రాయెల్ భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. ఇది కేవలం ఒక వాణిజ్య కూటమి మాత్రమే కాదు. తీవ్రవాద భావజాలం కలిగిన రాడికల్ షియా, సున్నీ వర్గాల నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఏర్పడిన కూటమిగా ఇజ్రాయెల్ భావిస్తోంది. ప్రధాని మోదీని తన వ్యక్తిగత స్నేహితుడుగా నెతన్యాహు అభివర్ణించారు. 2017లో మోదీ పర్యటన సందర్భంగా ఇద్దరు నేతలు సముద్ర తీరంలో చెప్పులు లేకుండా నడిచిన దృశ్యాలను ఆయన గుర్తు చేసుకున్నారు. "మేము నిరంతరం ఫోన్‌లో మాట్లాడుకుంటూనే ఉంటాము. ఒకరి దేశాన్ని మరొకరం సందర్శించుకున్నాం. గత కొన్నేళ్లుగా ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధం మరింత దృఢంగా మారింది" అని ఆయన అన్నారు. మోదీ పర్యటనలో ఆర్థిక, రక్షణ ఒప్పందాలతో పాటు, సాంకేతిక రంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు నెతన్యాహు తెలిపారు. ఏఐ అనేది భవిష్యత్తు కాదు, అది ప్రస్తుతం మనం జీవిస్తున్న కాలమని, ఈ రంగంలో భారత్-ఇజ్రాయెల్ కలిసి ప్రపంచానికి నాయకత్వం వహించాలని నెతన్యాహు ఆకాంక్షించారు. అత్యాధునిక కంప్యూటింగ్ టెక్నాలజీలో పరస్పర సహకారం ద్వారా సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు చెప్పారు. జెరూసలెంలో ప్రధాని మోదీతో కలిసి ఒక భారీ ఇన్నోవేషన్ కార్యక్రమంలో నెతన్యాహు పాల్గొననున్నారు. జీ-20 వేదికగా భారత్ ఐఎంఈసీ(ఇండియా-మిడిల్ ఈస్ట్- యూరప్ ఎకనామిక్ కారిడార్)ను ప్రకటించింది.



నెతన్యాహు ప్రతిపాదించిన 'హెక్సాగన్' వ్యూహం ఐఎంఈసీకు మరింత బలాన్ని చేకూర్చనుంది. కేవలం రైల్వే లైన్లు, ఓడరేవుల అనుసంధానం మాత్రమే కాకుండా, ఈ దేశాల మధ్య బలమైన రాజకీయ, సైనిక బంధాన్ని ఏర్పరచడమే 'హెక్సాగన్' ఉద్దేశంగా ఇజ్రాయెల్ వ్యూహరచన చేస్తోంది. గతంలో ఇజ్రాయెల్ కేవలం అమెరికా, ఐరోపా దేశాలపైనే ఆధారపడేది.
కానీ మారుతున్న కాలంలో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తితో జతకట్టడం ద్వారా ఇజ్రాయెల్ తన భద్రత,ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ నె 25 నుంచి ప్రధాని మోదీ ఇజాయెల్‌లో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ పర్యనటలో భాగంగా ప్రధాని మోదీ కొన్ని చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో యూదుల మారణ హోమానికి గుర్తుగా నిర్మించిన స్మారక చిహ్నాన్ని మోదీ సందర్శిస్తారు. నెతన్యాహు తమ దేశంలో ఎన్నికల సమయంలో కూడా మోదీతో తనకున్న సాన్నిహిత్యాన్ని చెబుతుంటారు. అంతర్జాతీయ స్థాయిలో ఇజ్రాయెల్ గౌరవాన్ని పెంచే నాయకుడిగా తనను తాను ప్రమోట్ చేసుకోవడానికి మోదీ పర్యటనను బెన్యామిన్ నెతన్యాహు ఒక అస్త్రంగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గోదావరి జలాలకు రాజకీయరంగు

నీటి లభ్యతను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు దేవాదుల ప్రాజెక్టు ఎంతో కీలకమని, దీని ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. భీంఘన్‌పూర్ ఇంటెక్ వెల్ ద్వారా ప్రస్తుతం ఎన్ని మోటర్లు నడుస్తున్నాయి,
ఎంత నీటిని పంపింగ్ చేస్తున్నారు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. ఇటీవల శాసనసభలో బీఆర్ఎస్ పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు దేవాదుల ప్రాజెక్టు నిర్వహణపై తీవ్ర విమర్శలు చేశారు. గోదావరిలో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మోటర్లు ఆన్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆ ఆరోపణలు వచ్చిన మరుసటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా దేవాదుల ప్రాజెక్టు సందర్శనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతిపక్షాల విమర్శలకు తన పర్యటన ద్వారా ముఖ్యమంత్రి గట్టి బదులిచ్చారు. గత పాలకులు పదేళ్ల పాటు అధికారంలో ఉండి కూడా దేవాదుల ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాజెక్టుల డిజైన్లు మార్చి ప్రజాధనాన్ని వృథా చేసిందని ఆయన మండిపడ్డారు.
రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. దేవాదుల ప్రాజెక్టు భూసేకరణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామని, వారికి ఎలాంటి అన్యాయం జరగనివ్వమని భరోసా ఇచ్చారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఎన్ని నిధులైనా మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. తెలంగాణలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. పనుల్లో నాణ్యతా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ పర్యటనతో ఉత్తర తెలంగాణ రైతుల్లో ముఖ్యంగా వరంగల్, ములుగు జిల్లాల ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. త్వరలోనే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్న నమ్మకం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.



# కాంగ్రెస్ వ్యవహార శైలి దేశ అభివృద్ధికి ఆటంకం


ఏఐ గ్లోబల్ సమ్మిట్ బీజేపీ కార్యక్రమం కాదు. ఆ సమ్మిట్‌కు ఏ బీజేపీ నాయకుడు హాజరు కాలేదని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. ఇది దేశం గర్వించే పని. కానీ కాంగ్రెస్ జాతీయ గౌరవాన్ని ఉల్లంఘించింది. కాంగ్రెస్ ఈ అవినీతి విధానాన్ని దేశం మొత్తం ఖండిస్తోంది. ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన దేశాలు ఇప్పుడు భారత్‌తో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకున్నప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు చేసుకోలేకపోయాయి. ఎందుకంటే అప్పట్లో, స్కామ్‌లకు పేరుగాంచిన కాంగ్రెస్ ప్రభుత్వంతో వ్యవహరించడానికి ప్రపంచం సంకోచించింది. కానీ నేడు, అభివృద్ధి చెందిన దేశాలు భారత్‌తో వాణిజ్యం చేసేందుకు ఆసక్తిగా ఉన్నాయి. ఇప్పుడు 21వ శతాబ్దపు సవాళ్లకు పరిష్కారాలను అందించగల శక్తి భారత్ అని ప్రపంచం భావిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్- సమాజ్‌వాదీ పాలనలో మౌళికసదుపాయాల కుంభకోణాల వల్ల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని మోదీ వివరించారు. మెట్రో సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో మెట్రో సేవలు 5 నగరాలకే పరిమితమై ఉండేవని, ఇప్పుడు అవి 25 నగరాలకు పైగా విస్తరించాయని వివరించారు. బీజేపీ వచ్చాక శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని, స్థానికులు సహా పెట్టుబడిదారుల్లో అవి విశ్వాసాన్ని నింపాయన్నారు. కుంభకోణాలను ఆపడమే కాకుండా దేశాన్ని స్వావలంబన మార్గంలో ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. ప్రజలకు సౌకర్యవంతమైన సదుపాయాలను అందిచడమే లక్ష్యంతోనే గత 11 సంవత్సరాలుగా బీజేపీ పని చేసిందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే మెట్రోల సేవలు డజన్ల కొద్దీ నగారలను చేరుకున్నాయని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద మెట్రోట్రైన్ నెట్వర్క్‌ను కలిగి ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి ఈ మేరఠ్ మెట్రో, నమో భారత్ రైళ్లను ప్రధాని



మోదీ జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో తొలిసారి 120కిలోమీటర్ల వేగంతో ప్రారంభమైన మెట్రో సర్వీసు ఇది. హైస్పీడ్ ఇంటర్‌సిటీ ప్రయాణం ఉద్యమానికి ఈ చర్య కీలక ముందడుగు కానుంది. ఈ సందర్భంగా 82 కిలోమీటర్ల దిల్లీ మీరట్ నమో భారత్ కారిడార్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు. భారత్‌లోని తొలి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ సెక్షన్‌లను ప్రారంభించారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో నమో భారత్ భారత తొలి ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థ. అలాగే రూ.12,930 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రైళ్లను ప్రారంభించిన తర్వాత ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మోదీ మేరఠ్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో పర్యటించారు. మెట్రోలో ఉన్న విద్యార్థులు, అధికారులతో ప్రధాని ముచ్చటించారు. కాగా మీరట్ సెక్షన్‌లో నమో భారత్ ==ు, మీరట్ మెట్రో ఒకే ట్రాక్స్, ఒకే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నడుపుతున్నారు. దేశంలో ఇదే తొలిసారి. ఒకే టికెట్‌తో రెండు సేవలను ఉపయోగించవచ్చు. సేవల సమయాలు చూస్తే.. వీక్‌డేస్, శనివారం ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు ఉంటాయి. ఆదివారం ఉదయం 8 నుంచి రాత్రి 10 వరకు ఉంటాయి. పీక్ అవర్స్‌లో 5-10 నిమిషాలకు ఒక్కసారి ట్రైన్ వస్తుంది.
మీరట్ జిల్లాలో రూ.12,930 కోట్ల విలువైన రోడ్లు, ఇన్‌ఫ్రా, పబ్లిక్ వెల్ఫేర్ ప్రాజెక్టులు కూడా ప్రధాని మోదీ అంకితం చేశారు. ఇవి పశ్చిమ ఉత్తరప్రదేశ్, చీజ= ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. వీటి వల్ల రోడ్డు రద్దీ తగ్గుతుంది, వాహనాల నుంచి కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి, సుస్థిర రవాణా వ్యవస్థ ఏర్పడుతుంది. ఢిల్లీ, ఘజియాబాద్, నోయిడా, మీరట్ మధ్య అనుకూల కనెక్టివిటీ ఏర్పడుతుంది.

## ట్రంప్ రిసార్ట్‌లోకి చొరబడిన సాయుధుడు

రిసార్ట్ వద్ద ఉన్న అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని దాటుకుని ఓ సాయుధుడు లోపలికి ప్రవేశించాడు. దీనితో అప్రమత్తమైన యూఎస్ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు అతనిని కాల్చి చంపారు. సీక్రెట్ సర్వీస్ తెలిపిన వివరాల ప్రకారం, 'నిందితుడు మార్-ఎ-లాగో ఉత్తర ద్వారం వద్ద అనుమానాస్పదంగా కనిపించాడు. అతని చేతిలో ఒక షాట్ గన్, ఇంధనంతో కూడిన డబ్బా (ప్యూయెల్ క్యాన్) ఉన్నట్లు గుర్తించారు. అతనిని లొంగిపోమని భద్రతా సిబ్బంది హెచ్చరించినప్పటికీ, సాయుధుడు రిసార్ట్‌లోకి చొరబడడంతో, సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, పామ్ బీచ్ కౌంటీ షెరీఫ్ డిప్యూటీ అతనిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నిందితుడు అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) జరిగింది. కాగా, ఈ కేసు దర్యాప్తునకు సహకరించమని, తమ సెక్యూరిటీ కెమెరాల ఫుటేజీని తనిఖీ చేయాలని మార్-ఎ-లాగో సమీపంలో నివసించేవారిని ఎఫ్‌బీఐ కోరింది. "ఇద్దరు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, ఒక షెరీఫ్ డిప్యూటీ ఆ సాయుధుడిని అడ్డుకున్నారు. అతని వద్ద ఉన్న ఆ రెండు వస్తువులను కింద పడేయాలని వారు ఆదేశించారు. ఆ సమయంలో అతను గ్యాస్ క్యాన్‌ను కింద పెట్టి, షాట్‌గన్‌ను కాల్పులు జరిపే పొజిషన్‌లోకి ఎత్తాడు. దీంతో ముప్పును ఆపడానికి ఆ ఇద్దరు ఏజెంట్లు, డిప్యూటీ తమ ఆయుధాలతో కాల్పులు జరిపారు. " అని పామ్ బీచ్ కౌంటీ షెరీఫ్ రిక్ బ్రాడ్‌షా చెప్పారు. సాధారణంగా డొనాల్డ్ ట్రంప్ వారాంతాల్లో ఈ రిసార్ట్‌లోనే గడుపుతుంటారు. అయితే, ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆయన వైట్ హౌస్‌లోనే ఉన్నారు. ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ కూడా శనివారం రాత్రి అధ్యక్షుడితో పాటే వైట్ హౌస్‌లో ఉన్నారని సమాచారం. కాగా, ట్రంప్ రిసార్ట్‌లోకి ప్రవేశించిన వ్యక్తి ఉత్తర కరోలినాకు చెందిన 20 ఏళ్ల యువకుడని, కొన్ని రోజుల క్రితమే అతని కుటుంబ సభ్యులు అతను కనిపించడం లేదని రిపోర్ట్ చేశారని సమాచారం. అతను ఉత్తర కరోలినా నుంచి బయలుదేరి దక్షిణ దిశగా వెళ్తూ, మార్గమధ్యంలో ఒక షాట్‌గన్‌ను కొనుగోలు చేసినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. అతని వాహనంలో తుపాకీ పెట్టెను స్వాధీనం చేసుకున్నట్లు సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఆంథోనీ గుగ్లీల్మి తెలిపారు. మరొక వాహనం మార్-ఎ-లాగో నుంచి బయటకు వస్తున్న సమయంలో, ఆ వ్యక్తి ఉత్తర గేటు గుండా లోపలికి వాహనాన్ని నడిపాడని గుగ్లీల్మి చెప్పారు. కాగా, దర్యాప్తు అధికారులు అతని మానసిక స్థితిని విశ్లేషించే పనిలో ఉన్నారు. దాడి వెనుక ఉన్న ఉద్దేశం ఇంకా తెలియాల్సి ఉంది. సదరు వ్యక్తి గతంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు రికార్డులు ఉన్నాయా? అని విలేకరులు అని ప్రశ్నించగా,



"ప్రస్తుతానికి అటువంటి సమాచారం ఏదీ లేదు" అని బ్రాడ్‌షా సమాధానమిచ్చారు. ఇటీవలి కాలంలో అమెరికాలో పలువురు రాజకీయ నాయకులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం. గత ఏడాదిల కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ హత్య, మిన్నెసోటా స్టేట్ హౌస్ డెమొక్రాటిక్ నాయకురాలు, ఆమె భర్త హత్య, మరొక శాసనసభ్యుడు, అతని భార్యపై కాల్పులు, పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరో అధికారిక నివాసంపై జరిగిన ఆర్సన్ (నిప్పు పెట్టడం) దాడి వంటి ఘటనలు జరిగాయి. ప్రస్తుతం సాయుధుడు చొరబడిన ట్రంప్ రిసార్ట్, 2024 ఎన్నికల సమయంలో ఆయన గోల్ఫ్ ఆడుతుండగా హత్యాయత్నం జరిగిన వెస్ట్ పామ్ బీచ్ గోల్ఫ్ క్లబ్‌కు కేవలం కొన్ని మైళ్ల దూరంలోనే ఉంది. అప్పుడు ర్యాన్ రౌత్ అనే వ్యక్తి పొదల్లో నుంచి రైఫిల్‌తో గురిపెట్టడాన్ని ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గమనించారు. రౌత్ ఏజెంట్‌పైకి గన్ గురిపెట్టగా, ఏజెంట్ కాల్పులు జరపడంతో రౌత్ ఆయుధాన్ని వదిలివేసినట్లు అధికారులు తెలిపారు. రౌత్‌ను గత ఏడాది దోషిగా నిర్ధరించి, ఈ నెలలో అతనికి జీవిత ఖైదు విధించారు. అలాగే 2024లో పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో కూడా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. సీక్రెట్ సర్వీస్ కౌంటర్ స్నిపర్ చేతిలో హతమవ్వడానికి ముందు సదరు షూటర్ ఎనిమిది రౌండ్లు కాల్పులు జరిపారు. కాగా తాజా ఘటనపై శ్వేతసౌధం నుంచి ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు.

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరానికి భారీ స్పందన



**నేరడిగొండ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామంలో సర్పంచ్ ఆడెపు. శ్రీకాంత్,ఉప సర్పంచ్ , ఏరడ్ల. మమత, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నిర్వహించిన నిర్మల్ లోని ప్రముఖ వెంకటేశ్వర హాస్పిటల్ డాక్టర్స్ సంతానము లేని సమస్యతో బాధపడుతున్న వారికి డాక్టర్ మమత స్త్రీ వైద్య నిపుణులు 25 మంది పేషెంట్స్ ని పరీక్షించి సరియైన సలహాలను పాటించాలని , సంతానము లేని సమస్యలతో బాధపడుతున్న వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ మమతా వంశీ మాట్లాడుతూ, ఆడవాళ్ళలో సంతానం లేని సమస్యతో బాధపడుతు (పిసిఒడి) గర్భాశయ గడ్డలు ఇతరత్రా సమస్యలు ఉన్నచో మగవాళ్లలో వీర్యకణాల తో బాధపడుతున్న వారు తమ ఆస్పిటల్ లో (ఐయూఎఫ్) (ఐవిఎఫ్ )తక్కువ ఖర్చులోనే ట్రీట్మెంట్ ఇస్తామని తెలియజేశారు.ఇట్టి శిబిరంలో చూపించుకున్న పేషెంట్స్ కి ఉచితంగా మందులను అందజేశారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. అనంతరం గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి డాక్టర్ మమతా వంశీని శాలువాతో సన్మానించారు. ఇందులో గ్రామ సర్పంచ్ ఆడెపు. శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఏరడ్ల. మమతా, వడూర్ స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ రాములు, వార్డు సభ్యులు చంద్రశేఖర్, ఉషన్న,లక్ష్మణ్, దేవి సింగ్, గ్రామస్తులు మహేందర్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**– బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్**



**బోథ్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** రైతులకు రావాల్సిన రైతు బంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలి అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్ ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా కింద ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీ ఇప్పటికీ నెరవేరలేదు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలు ముగియగానే నిధులు వేస్తామని మాట ఇచ్చారని, కానీ క్షేత్రస్థాయిలో రైతులు ఇంకా ఎదురుచూస్తూనే ఉన్నారు అని కేవలం రైతు బంధు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందింది అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలైన చేయూత పథకం కింద నాలుగు వేలు రూపాయల పెన్షన్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు 2500 రూపాయల, యువ వికాసం కింద 5 లక్షల విద్యా భరోసా కార్డులు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు ఎప్పుడు చేస్తారు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ఊరుకునేది లేదని ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రత్యక్ష పోరాటానికి దిగడానికి ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. తక్షణమే స్పందించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం భాగంగా...

- రెండవ రోజు తెలంగాణ, ఏపీ డిసిసి అధ్యక్షుల శిబిరంలో
- నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్




**ఖానాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ లోని అనంతగిరిలో తెలంగాణ, ఏపీ డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణ శిబిరం కేంద్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రారంభం అయింది మొదటిరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభమై ఆదివారం కు రెండవ రోజు అయినది కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్,

సంఘటన్ సృజన్ ప్రోగ్రాం చైర్మన్ ఆధ్వర్యంలో సెక్రటరీ వంశీచంద్ర రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణ శిబిరంలో,నిర్వహించబడుతుందని తెలిపారు. పది రోజుల పాటు జరిగే ఈ శిబిరం లో నాయకత్వ, నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుంది అని అన్నారు కరీంనగర్ జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

రాష్ట్ర టి పి సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ అధ్యక్షులు నరేష్జాదవ్ ఆసిఫాబాద్ అధ్యక్షులు ఆత్రం సుగుణ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే



**నేరడిగొండ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** నెరడిగొండ మండలంలోని వెంకటాపూర్ సర్పంచ్ వెంకట్రాం సోదరులు ప్రేమ్సింగ్ (సెక్షన్ ఆఫీసర్) కుమార్తె వివాహం ఆదిలాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహ వేడుకకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, తిరుమల గౌడ్, జహీర్, సర్పంచులు భీంరావ్, ప్రతాప్, నాయకులు రాథోడ్ సురేందర్, నిఖిల్ నేరడిగొండ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల కిందే హెచ్ పీ గ్యాస్ పంపిణీ

# వినియోగదారులకు తప్పని తిప్పలు

**– చీటికిమాటికి అడ్డాలు మారడంతో అవస్థలు – హెచ్ పి గ్యాస్ డ్వాక్రా మహిళల ఆవేదన**





**ఖానాపూర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** సరైన పక్కా అడ్రస్ లేక చీటికిమాటికి అడ్డాలు మారుస్తూ చెట్ల కింద హెచ్.పీ గ్యాస్ పంపిణీతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వినియోగదారులు ఆరోపిస్తున్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం, చుట్టు పక్కల గ్రామాల హెచ్పీ వంట గ్యాస్ వినియోగదారులు సిలెండర్ బుడ్డి కోసం నానా తంటాలు పడుతు న్నారు. ఖానాపూర్లో హెచ్ పీ గ్యాస్ కంపెనీకి చెందిన ఆఫీస్, డీలర్ గత 30 ఏళ్లుగా లేదు పక్క ఆఫీస్ లేదు వారంకు రెండుసార్లు నిర్మల్ జిల్లా కేంద్రంలోని హెచ్ పీ గ్యాస్ కంపెనీ నుంచి ఒక వ్యాన్ లో సిలెండర్ బుడ్డి లు తెచ్చి ఇస్తున్నారు. వారం లో ఒకటి లేదా రెండు సార్లు వస్తారు. వారికి ఇక్కడ గ్యాస్ డెలివరీ చేసెందుకు కనీసం ఒక ప్రత్యేక రూమ్ కాని, ఆఫీస్ కాని లేదు. పట్టణం శివారులో మార్కెట్ యార్డ్ దగ్గరలో ఒక చెట్టు కింద వాహనాన్ని నిలిపి డెలివరీ ఇస్తున్నారు. సిలెండర్ కోసం వచ్చిన వాళ్లు ఎం డలో నిలబడి వాహనం వచ్చే వరకు ఎదురు చూస్తూ.. ఇబ్బంది పడుతు న్నారు. అయితే ముందుగా ఫోన్ ద్వారా బుక్ చేసుకోవాలి. ఇలా బుక్ చేసుకున్న వారికి ఖాళీ సిలెండర్ తీసుకొని డెలివరీ చేసే చోటుకు వెళితే, మీరు బుక్ చేసుకున్న సిలెండర్ రాలేదని వెనక్కి పంపిస్తున్నారు. దీనితో ఎంతో దూరం నుండి వచ్చిన వినియోగదారులు బాధతో ఇంటికి వెళ్లిపోతు న్నారు. వారికి అదనంగా ఆటో ఛార్జ్, సమయం వృధా అవుతుందని వాపోతున్నారు. ఖానాపూర్ లోనే ఆఫీస్ ఉంటే ఈ సమస్య ఉండేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కేంద్రం అయినప్పటికీ హెచ్ పీ గ్యాస్ కంపెనీ లేకపోవడంతో కనీసం పర్మనెంట్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం పట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా ఖానాపూర్లో హెచ్ పీ గ్యాస్ డీలర్ను నియమించాలని, ప్రత్యేక ఆఫీస్ ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.


## ఉమ్మడి 2 తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల సమావేశంలో

## కష్టపడి పని చేస్తే ధనిక పేద కుల ప్రస్తావన లేకుండా పదవులు వస్తాయి

**ఖానాపూర్ ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్ ను ప్రస్తావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**







**ఖానాపూర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ లోని సుమారు 50 మంది జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుముఖ్య సమావేశంలో ఖానాపూర్ శాసనసభ్యులు ఆదివాసి పోరు బిడ్డ వెడమ బొజ్జు పటేల్ పేరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షధ్వానాల మధ్య ప్రస్తావించారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఫలితాలు తప్పకుండా కలుగుతాయని ఇందుకు ఉదాహరణ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 మందికి వివిధ రకాల కార్పొరేషన్ల చైర్మన్లుగా సుదీర్ఘ కాలంగా గుర్తించి సామాజిక పరంగా కేటాయించామని ఉదాహరించారు.

**– బొజ్జు చురుకుతనం చూసే :**

**– టికెట్ ఇచ్చాం ఎమ్మెల్యేతో పాటు జిల్లా అధ్యక్షులుఅయిపోయాడు**

తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలో ఉమ్మడి రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు పది రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ప్రాంతంలోని ఒక గోండు గూడాలో ఇందిరమ్మ ఇంటిలో తన తల్లిదండ్రులతో నివాసముంటున్న వెడమ బొజ్జపటేల్ను ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా దేవాలయంలో తాను పిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు అక్కడ చురుగ్గా పనిచేస్తున్న బొజ్జను చూసి తను ఎవరు తన పేరు ఏంటి అని తెలుసుకొని టికెట్ ఇస్తే కూలినాలి పని తన తల్లిదండ్రులు చేసుకుంటూ ఇందిరమ్మ ఇంట్లో నివాసం ఉంటున్న వెడమ బొజ్జు పటేల్ నేడుతెలంగాణ లొని నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయ్యారని ప్రస్తావించారు ఇంతటితో ఆగకుండా గడిచిన జిల్లాల నూతన అధ్యక్షుల జాబితాలో నిర్మల్ జిల్లాకు అధ్యక్షుడిగా కూడా పార్టీ బొజ్జు సేవలను గుర్తించి నియమించిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా బొజ్జు పటేల్ సభలో వినయ పూర్వకంగా కింద కూర్చున్న చోటు నుంచి పైకి లేచి రెండు చేతులు జోడించి సభ్యులకు నమస్కరించి పరిచయం చేసుకున్నారు రానున్న రోజుల్లో తెలంగాణలో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్లోనూ పార్టీ పటిష్ఠ పరిచి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ పార్టీలో కులం మతాల పైరవీలు లేవని కేవలం పనితనమే మెరుగ్గా ఉంటే సంవత్సరం కోసారి రాశే పరీక్షల్లో స్టూడెంట్ లకు మెరిట్లా వాటంత అవే ఎలాంటి పదవులు అయినా వరిస్తాయని అన్నారు పటిష్టమైన సోనియాగాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున్ ఖార్గిల నాయకత్వంలో పార్టీ నడుస్తుందని క్రమశిక్షణతో మెలిగి ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలకు చేరువై అభివృద్ధి చేయిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్క జిల్లా అధ్యక్షులు గుర్తుతెరగాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

# ప్రభుత్వ భూములపై కబ్జా కోరలు.. తిర్యాణిలో యథేచ్ఛగా సాగుతున్న ఆక్రమణలు!

**– అధికారుల మౌనంపై వెల్లువెత్తుతున్న విమర్శలు.. – రాజకీయ అండదండలతోనే కబ్జాలని ఆరోపణలు**





**తిర్యాణి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో భూబకాసురులు పెట్రాగిపోతున్నారు . గ్రామాల్లోని పంచాయతీ, రెవెన్యూ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలు క్రమంగా కొందరి చేతుల్లోకి వెళ్లి వ్యక్తిగత ఆస్తులుగా మారుతున్నాయి. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ఈ భూముల్లో షెడ్లు, దుకాణాలు, ఇండ్లు, వెలుస్తున్నాయని, మరికొన్ని చోట్ల కంచెలు వేసి కబ్జా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కళ్లముందే అక్రమ కబ్జాలు యథేచ్ఛగా సాగుతున్నా, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం తాత్సారం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలుమార్లు బాధితులు, గ్రామస్థులు ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. ఈ ఆక్రమణల వెనుక రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజలందరి సొత్తు అని, దాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే మౌనం వహించడం వెనుక మతలబు ఏమిటని గ్రామ పెద్దలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని, ఆక్రమణలపై స్పష్టమైన నివేదిక విడుదల చేసి బాధ్యులపై కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుని, కబ్జాకు గురైన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో చిత్తశుద్ధి చాటాలని ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్యాల సాధన కోసం అన్ని ఆరియాలు

# మరింత వేగంగా పనిచేయాలి

**– సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి – సింగరేణి లక్ష్యాల సాధనకు ఆరియా జీఎంలతో ప్రత్యేక సమీక్ష**





**మంచిర్యాల, 22, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** లక్ష్యాల సాధన కోసం అన్ని ఆరియాలు మరింత వేగంగా పనిచేయాలని సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి సూచించారు .సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి, సింగరేణి భవన్ నుండి అన్ని ఆరియా జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో బొగ్గు డిస్పాచీలు, ఓవరబర్డెన్ రిమోవల్, ఉత్పత్తి లక్ష్యాలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మిగిలిన 38 రోజుల్లో లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న స్థానిక సమస్యలు, పరిమితులను సీఎండీ సమీక్షించారు. లక్ష్యాల సాధన కోసం అన్ని ఆరియాలు మరింత వేగంగా పనిచేయాలని, ముఖ్యంగా కమిటెడ్ ఓ.బి రిమోవల్ అలాగే కోల్ డిస్పాచ్ లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని ఆదేశించారు. థర్మల్ పవర్ స్టేషన్లకు బొగ్గు సరఫరా నిరంతరంగా ఉండేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి.వెంకన్న, జీఎం (సీడీఎన్ ఉ మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎరియా, కార్పొరేట్ ల జనరల్ మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## ఇందిరమ్మ గృహ ప్రవేశానికి హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** నెరడిగొండ మండలంలోని దర్బాతాండ గ్రామానికి చెందిన రవి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే పార్టీలు, అనంతరం కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ సుజీల్, జహీర్, రమేష్, వడూర్ సర్పంచ్ శ్రీకాంత్, భూషణ్, ఫయాజ్, రాథోడ్ సురేందర్, శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, సుధీర్ రెడ్డి, అభిలాష్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో అపోహాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

**– నిర్మల్ జిల్లా ఏఎస్పీ సాయికిరణ్ వెల్లడి**



**ఖానాపూర్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో సోషల్ మీడియాతో వివిధ రకాలుగా తప్పుడు అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా ఏఎస్పి సాయికిరణ్ ప్రకటనలో హెచ్చరించారు ఇటీవల జిల్లాలో ఒక ప్రమాదానికి చెందిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఇరువర్గాల్లో ఘర్షణ జరిగి పరస్పర వ్యక్తులపై కేసులు నమోదైనట్లు సృష్టించి ప్రచారం చేస్తున్న విషయం పోలీసుల దృష్టికి వచ్చిందని అన్నారు ఇదే కాకుండా వ్యక్తిగత దూషణలు ఆరోపణలు రుజువులేని వాటిని నిరాధారంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్య నేరమన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాలతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పట్టణాల్లో గ్రామాల్లో సైతం ఇలాంటి సోషల్ మీడియా పోస్టింగులు ప్రచారాలపై గట్టి నిఘా వేసి చర్యలు తీసుకోనున్నట్లు ఎ ఎస్పి సాయికిరణ్ తెలిపారు.

## పదవి స్వీకరణతో అభివృద్ధికి అడుగులు!





**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నగరపాలక సంస్థలో కొత్త నాయకత్వం బాధ్యతలు స్వీకరించిన సందర్భం నగర అభివృద్ధికి కొత్త దిశను సూచిస్తోంది. ఆదివారం రోజున నగరపాలక సంస్థ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య,మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో ధరణి మధుకర్ మేయర్గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇదే కార్యక్రమంలో డిప్యూటీ మేయర్గా ఎన్నికైన సల్ల రమ్య కూడా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ వాతావరణంలో గంభీరంగా నిర్వహించబడగా,ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు పార్టీ నాయకులు హాజరయ్యారు.కొత్తగా ఎన్నికైన మేయర్ ధరణి మధుకర్ మాట్లాడుతూ,మంచిర్యాల కార్పొరేషన్ను అభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తూ నగర ప్రజలకు పారదర్శకమైన, సమర్ధవంతమైన పాలన అందిస్తానని హామీ ఇచ్చారు.నగర మౌలిక వసతుల మెరుగుదల, శుభ్రత,తాగునీటి సరఫరా,రోడ్ల అభివృద్ధి మరియు పౌర సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని ప్రజల ప్రతి సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో పాటుగా మేయర్ ధరణి మధుకర్ సహకారంతో నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొత్త నాయకత్వానికి అభినందనలు తెలుపుతూ,నగరాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేగవంతమైన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని పిలుపునిచ్చారు.మంచిర్యాల నగరపాలక సంస్థలో కొత్త పాలన ఆరంభం కావడంతో నగర ప్రజల్లో ఆశలు చిగురించాయి.సమన్వయంతో కూడిన పాలన,అభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే మంచిర్యాల నగరం మరింత అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.



# ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుండి నిర్వహణ

గద్వాల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈనెల 23వ తేదీ (సోమవారం)నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పురపాలిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని,ఇట్టి కార్యక్రమాన్ని తిరిగి సోమవారం నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు.



# మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు

- మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం పెద్ద మునగాల్ చేడ్ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి



మేఘారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామ గ్రామాన మహిళల అభివృద్ధి కోసం మహిళా సమైక్య భవనాల నిర్మాణాలు చేపడతామని చెప్పారు. గ్రామాలలో మహిళా సంఘాల భవన నిర్మాణాల కోసం తీర్మానాలు చేసి సమర్పించాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడానికి ఈ భవనాలు కేంద్రాలుగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునగాల్ చేడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన అధికారులు

-గురుకుల ఎగ్జామ్ పేపర్ ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం

-విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

-నిర్లక్ష్యం చేసిన అధికారులను కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి

గద్వాల (ప్రజా జ్యోతీ) ఫిబ్రవరి 22: గురుకుల పరీక్ష నిర్వహించడంలో విఫలమైన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,బాలురు మర్లబీడు కేటి దొడ్డి సంబంధిత అధికా




రులను కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు. ఆదివారం తెలంగాణ రాష్ట్రమంత గురుకుల పాఠశాల ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహణలో మహాత్మ జ్యోతిరావు పూలే మార్లబీడు కేటు దొడ్డి మండలం బాయ్స్ హాస్టల్ లో ఉదయం10:00 గంటలకు రావాల్సిన క్వశ్చన్ పేపర్ మధ్యానం 1:30 నిమిషాలకు రావడంజరిగింది.ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఆకలి దప్పులతో పడిగాపులు కాస్తూ హాస్టల్ దగ్గరే ధర్నా.క్యూస్షన్ పేపర్ మధ్యాహ్నం1:30 నిమిషాలకు రావడం ఏమిటి ఇదంతా విద్యార్థుల భవిష్యత్తుపై ఆటలాడిన అధికారులు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులను జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలి.విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# కుమ్మెర జాతర ఘటనపై బీఎస్పీ భగ్గుమంది

-చిన్నారి మృతికి బాధ్యుల అరెస్టు చేయాలి: మునిస్వామి

చిన్నంబావి,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న చిన్నారి మృతి ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేసింది. ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ మునిస్వామి డిమాండ్ చేశారు.జాతరలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని పేర్కొన్న మునిస్వామి, బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో ఇంకా వేళ్లూనుకున్న మనువాద కుల వివక్ష భావజాలమే ఇలాంటి ఘటనలకు కారణమవుతోందని విమర్శించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ పరిహారం ప్రకటించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. నిందితులను కాపాడేందుకు యత్నిస్తే పార్టీ తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి

గద్వాల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ప్రతినిధి): కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి దంపతులు ఆదివారం అలంపూర్ ఆలయాలను సందర్శించారు.అలంపూర్ లోని హరిత హోటల్ వద్ద గద్వాల,అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు,జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మంత్రి కుమారస్వామిని శాలువాలతో సన్మానించి,పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,అక్కడి నుంచి నేరుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు అర్చకులు మేల తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దంపతులు ఆలయంలో వినాయకుని దర్శించుకుని స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయంలో





కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి,శేష వస్త్రంతో సన్మానించారు. స్వామి,అమ్మ వారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, అలంపూర్ ఆలయాల దర్శనానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.జోగులాంబ అమ్మవారి అనుగ్రహంతో అలంపూర్ ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.కర్ణాటక రాష్ట్రం నుంచి అలంపూర్ కు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుండడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చూస్తామన్నారు.ఆలయానికి మొదటిసారి రావడం జరిగిందని,అమ్మవారి దర్శనానికి మరోసారి వస్తామని పేర్కొన్నారు.మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల,అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు,జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్,ఎస్పి శ్రీనివాసరావు,డీఎస్పీ మొగిలయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు,ఆలయ ఈవో దీప్తి,మున్సిపల్ కమిషనర్ శంకర్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే సందడి
- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేత

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో సొంత ఇల్లు నిర్మించుకోలేక



ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు 'ఇందిరమ్మ' ఇళ్ల పథకం వరంగా మారిందని లబ్ధిదారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా తమ సొంతింటి కల సాకారం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం కన్మనూర్ గ్రామంలో పలు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు హాజరయ్యారు. నంది మహేశ్వరి–నంది రమేష్, ఆస్కాన్ని సత్యమ్మ–కృష్ణయ్య, అస్కానీ లక్ష్మమ్మ–చంద్రయ్యల కొత్త ఇళ్లలో గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, "ఆర్థిక స్తోమతలేమితో సొంతింటి కల దూరమైపోయింది. ప్రభుత్వం మాకు



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, గృహప్రవేశం రోజున పెద్దన్నలా చీరసారె అందించడం ఆనందంగా ఉంది. మీ ప్రభుత్వాన్ని భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూడాలి" అని ఆశీర్వదించారు. అనంతరం బలిద్‌పల్లి గ్రామానికి చెందిన కరుణ మన్యం ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలు అందించారు. అదే గ్రామానికి చెందిన లక్ష్మీ–చెన్నయ్యల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. పెద్ద మునగల్ చెడు గ్రామానికి చెందిన చుక్క చెన్నమ్మ–బాలయ్యల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలు అందించి సత్కరించారు. అనంతరం ఇందిరమ్మ–దామోదర్ రెడ్డిల ఇంటి గృహప్రవేశానికి కూడా హాజరై వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేరలేదని, ప్రస్తుతం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి నిరుపేదకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్లు మంజూరు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, మహిళలు, యువకులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆనాడు లంకలో సీతను తీసుకురావడానికి

- సముద్రంలో వారధి కట్టిన వానలు
- నేడు సముద్రంలో ఐ టెన్షన్ టవర్స్ వైర్లను లాగడానికి
- సముద్రంలో  వారధి కట్టిన ఇంజనీర్లు
- సముద్రంలో డ్రమ్ముల తెప్పను తయారు

కొల్లాపూర్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మంచాలకట్ట గ్రామం కృష్ణా నది దగ్గర హై టెన్షన్ టవర్ తీగల పనులు జరగడానికి యువతల నుండి అవతలికి మధ్యన సముద్రము ఉన్నది. అనంతరం తెలంగాణకు రాయలసీమకు మధ్యలో సముద్రము ఉన్నది హై టెన్షన్ కరెంటు వైర్లను తెలంగాణ ప్రాంతం నుండి రాయలసీమ ప్రాంతానికి తీసుకుపోవడానికి మధ్యలో సముద్రము ఉన్నది. కాబట్టి  సముద్రంలో హై టెన్షన్ టవర్ల పైన వైర్లు లాగడానికి సోర్సెస్



లేనందుకు ఇంజనీర్లు ప్లానులతో డ్రమ్ములను తెప్ప మాదిరిగా తయారు చేయించి సముద్రంలో వేసి తెప్పపై నుంచి హై టెన్షన్ టవర్ వైర్లు లాగుతున్న దృశ్యం. హై టెన్షన్ వైర్లుకు సంబంధించిన మెటీరియల్ ను పడవ సహాయంతో డ్రమ్ములతో తయారు చేసిన తెప్ప దగ్గరికి మెటీరియల్ చేరుస్తున్న దృశ్యం. ఇలా సముద్రంలో ఐ టెన్షన్ టవర్ తీగల పనులు జరుగుతున్నాయి,

# మాజీ జడ్పిటిసి బాలకిష్టయ్యకు నివాళులు- బాధిత కుటుంబాలకు మంత్రి జూపల్లి పరామర్శ

చిన్నంబావి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల కేంద్రంలో వెల్లటూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి పరమళ్ళ బాలకిష్టయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదే గ్రామానికి చెందిన ఆకుల నరసింహ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి, వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపారు. అలాగే మినుము పంటకు పురుగుల మందు పిచికారీ చేసిన అనంతరం శ్వాస సంబంధిత ఇబ్బందులతో మృతిచెందిన మల్లేశ్వరి కుటుంబాన్ని కూడా మంత్రి పరామర్శించారు.అనంతరం చిన్నమారు గ్రామానికి చెందిన యువకుడు పింజరి బాలపీర్ (35) గుండెపోటుతో మృతిచెందిన ఘటనపై వారి నివాసానికి వెళ్లిన మంత్రి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వెల్లటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేశారు. గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిన్నంబావి మండల కేంద్రంలో వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మోటార్ బైకులను లబ్ధిదారులకు అందజేశారు. పక్క మండలమైన వీపనగండ్లకు మంజూరైన మోటార్ బైకులను కూడా మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో



ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన ధ్యేయం

-అదనపు బాధ్యతలు స్వీకరించారు.డి. రత్నమయ్య

-108 అంబులెన్స్ సేవలు నిరంతరం

చిన్నంబావి ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) వనపర్తి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల డిస్ట్రిక్ట్ మేనేజర్‌గా డి. రత్నమయ్య అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా 24 గంటల పాటు నిరంతరంగా అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఒక్క నిమిషం కూడా అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలు వేగవంతంగా స్పందించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫోన్ కాల్ వచ్చిన వెంటనే అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకునేలా సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా పైలెట్ , ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లకు నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అంబులెన్సుల్లో అవసరమైన వైద్య పరికరాలు, మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తామని వివరించారు.



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా సమానంగా అత్యవసర వైద్య సేవలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.ప్రసూతి కేసులు, రోడ్డు ప్రమాదాలు, గుండె సంబంధిత సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా 108 లేదా 102 నంబర్లకు కాల్ చేసి అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని డి. రత్నమయ్య కోరారు. ప్రజల సహకారంతోనే ఈ సేవలు మరింత ప్రభావవంతంగా అమలవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుమ్మెర ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): కుమ్మెరలో జరిగిన రెండు నెలల బాలిక మృతి ఘటనను నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) నాయకులు తీవ్రంగా ఖండించారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్



కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ విలేకరులతో మాట్లాడారు. మల్లన్న జాతర సందర్భంగా రజక కులానికి చెందిన మహిళలు కీర్తి, మౌనికలు రెండు నెలల పసిపాపతో కలిసి దైవ దర్శనానికి వెళ్తుండగా అగ్రవర్ణానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్ని రెడ్డి తదితరులు అడ్డగించారని ఆరోపించారు. ఎందుకు వెళ్ళనీయడం లేదని ప్రశ్నించగా తీవ్రంగా దూషించి దాడికి దిగారని తెలిపారు. కుటుంబ సభ్యుడు గణేష్ ప్రశ్నించగా అతనిపై కూడా దాడి చేసి దారుణంగా కొట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనలో పసిపాపను కాలితో తన్నడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మానవత్వం మరిచి అమానుషంగా ప్రవర్తించిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యా నేరాల కింద కేసులు నమోదు చేసి 24 గంటల్లో అరెస్టు చేయాలని, కఠిన శిక్షలు విధించాలని, ఉరిశిక్షను కూడా పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పట్టణ కో–కన్వీనర్లు శిరీష, జ్యోతి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో రాష్ట్ర స్థాయి సీఎం సెపక్ తక్రా పోటీలు విజయవంతం

- విజేతలుగా నిలిచిన హైదరాబాద్ (పురుషులు), నిజామాబాద్ (మహిళలు)

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2వ ఎడిషన్ సీఎం కప్ 2025–26 సెపక్ తక్రా రాష్ట్ర స్థాయి పోటీలు వనపర్తి జిల్లాలో ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి టి. సుధీర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన వనపర్తి పాలిటెక్నిక్




కళాశాలలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించింది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జట్టు ద్వితీయ స్థానం, మేడ్చల్ మల్కాజ్గిరి జట్టు తృతీయ స్థానం దక్కించుకున్నాయి. మహిళల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలిచింది. కామారెడ్డి జట్టు ద్వితీయ స్థానం, హైదరాబాద్ జట్టు తృతీయ స్థానం పొందాయి. విజేతలకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ లు బహుమతులు అందజేశారు. పోటీలు విజయవంతంగా నిర్వహణ చేసిన అధికారులకు, నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా క్రీడా శాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం

నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి జైగౌడ ఉద్యమసంఘ జిల్లా మహిళ అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గౌడ కౌన్సిలర్లకు ఆదివారం జై గౌడ జిల్లా ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ  అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్ హాజరై కౌన్సిలర్లను ఘనంగా





సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తులు అన్ని విభాగాలలో ప్రాతినిధ్యం వహించాలని,ప్రజలకు మెరుగైన సేవలందించుటకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.జైగౌడ నాగర్ కర్నూల్ జిల్లా ఉద్యమ మహిళ అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువలో చేర్చుటకు గౌడ కులస్తుడు రాజకీయ,ఆర్థిక,
ఉద్యోగ సంక్షేమ విభాగాలలో ముందుండాలని కోరారు.నాగర్ కర్నూల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన19వ,వార్డుకౌన్సిలర్ కాటా గౌని సునీత శ్రీనివాస్ గౌడ్ ను,మూడో వార్డు నుండిన ఎంపికైన వసంత సంతోష్ గౌడ్ ను 9వ, వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన సుంకరి అలివేల,రాజేష్ గౌడ్ ను పూలమాలలు,శాలువలతో ఘనంగా చేశారు. పట్టణప్రజలకు ఎప్పుడుసన్మానం అందుబాటులో ఉండి ప్రజాసేవలో నూతన కౌన్సిలర్లు77ú99 ముందుండాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ యూత్ అధ్యక్షులు కటగౌని హరీష్ గౌడ్,ప్రసాద్,గోపి,
సింగారి జ్యోతి గౌడ్,పలుస నిర్మల గౌడ్,గుండ్రాతి సత్యం గౌడ్,కల్పన,సువర్ణ,నిర్మల,యశోద,విద్య,
సుమతమ్మ,పుష్ప,శోభ,హేమలత,కవిత,పద్మ,స్రవంతి గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**శాయంపేట ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన మహమ్మద్ జబ్బార్ తల్లి మహమ్మద్ నన్నెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ తుడుం రాజు మరియు వార్డ్ మెంబర్లు కలిసి వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరం సాయిలక్ష్మీ మొగిలి,కోడిమాల మహేందర్,గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి నాయకులు తుడుం వెంకటేష్, పోతుగంటి సాంబరాజు, ఎర్ర తిరుపతిరెడ్డి, ఎండి అఫ్జల్, కత్తి సాగర్, ఆకునూరి అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** బాధిత బాల్య స్నేహితుని కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు ఆర్థిక సహాయం అందచేశారు. 1996-97 సంవత్సరంలో తమతో కలిసి ఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితునికి 50 వేల సహాయం అందచేశారు. ఈ రోజుల్లో ఒక మిత్రునికి ఆపద వస్తే "మేమున్నాం" అని నిలబడి, వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం మాటల్లో చెప్పలేనంత గొప్ప విషయం. ఆ స్నేహబంధం ఎంత నిజమో, ఎంత బలమో 1996--97 బ్యాచ్ మిత్రులు తమ చర్యలతో నిరూపించారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబానికి 50,000/- ఆర్థిక సహాయం అందిస్తూ, స్నేహం అంటే కేవలం జ్ఞాపకాలు కాదు... అవసరమైన సమయంలో అండగా నిలబడటమే అని చూపించారు. ఇది కేవలం సహాయం కాదు..అది ఒక భరోసా, ఒక మనసు, ఒక బంధం మిత్రులకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుకు వచ్చి తోడుగా నిలబడే మీ సేవాభావం నిజంగా అభినందనీయ మని గ్రామస్తులు అభినందించారు. మీలాంటి స్నేహితులు ప్రతి బ్యాచ్‌లో ఉండాలి, మీరే అందరికీ ఆదర్శం.. మీ అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు మీ స్నేహబంధం ఇలాగే చిరస్థాయిగా నిలవాలని పలువురు కోరారు.

## ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా

**– కళాశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి**





**పరకాల, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి) :** ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క 2026-2027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకై రూపొందించిన కళాశాల వాల్ పోస్టర్‌ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సాధించినదని, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత చదువులు పూర్తి చేసిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. పరకాల పట్టణ కేంద్రంలో నూతన ప్రభుత్వా డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా అన్నారు.

## ఎల్కతుర్తి శివారు సూరారం వద్ద రోడ్డు డైవర్షన్ సూచికలు లేక

# వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు





**సంబంధిత అధికారుల స్పందన కరువైంది..?**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శివారు సూరారం నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక డైవర్షన్ వద్ద సరైన సూచికలు లేక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సూరారం పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ రహదారి మళ్లింపు గురించి స్పష్టమైన మార్గదర్శక బోర్డులు లేకపోవడం సమస్యలకు దారితీస్తోంది. డైవర్షన్ బోర్డులు దిశా సూచికలు హెచ్చరిక పలకాలు సరైన ప్రదేశాల్లో లేకపోవడంతో పలువురు వాహనాదారులు రాంగ్ రూటులోకి వెళ్లి కిలోమీటర్ల దూరం ప్రయాణించి తిరిగి వెనక్కి రావలసి వస్తోంది. దీనివల్ల సమయం ఇంధనం వృథా కావడమే కాకుండా ప్రమాదాల భయం కూడా నెలకొంది. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు మార్గం తెలియక మరింత అయోమయానికి గురవుతున్నారు. ప్రత్యేకించి రాత్రి సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. డైవర్షన్ వద్ద తగిన లైటింగ్ సదుపాయం లేకపోవడంతో పాటు రిఫ్లేటర్ స్టిక్కర్లు రోడ్డు మార్కింగ్ లేకపోవడం వలన వాహనాదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. భారీ వాహనాలు బస్సులు మళ్లింపు మార్గంలో ఇబ్బందిగా తిరగాల్సి వస్తోందని స్థానికులు చెప్తున్నారు. స్థానిక ప్రజలు వాహనాదారులు తక్షణమే స్పష్టమైన డైవర్షన్ బోర్డులు ప్రతిఫలించే రిఫ్లేటర్ సూచికలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ కల్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అధికారులు వెంటనే స్పందించి అవసరమైన భద్రత చర్యలు చేపడితే వాహనాదారుల ఇబ్బందులు తగ్గి ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ తమన్ దర్శించారు







**హనుమకొండ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రాశస్త్యం గల శ్రీ భద్రకాళీ దేవస్థానంను ఆదివారం ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్‌తమన్ దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన తమన్‌కు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోత్కురి మయూరి రామేశ్వరరావు, అనంతుల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ఆశీర్వచన మండపంలో అర్చకులు మహాదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అలాగే ప్రముఖ హాస్యనటుడు రాకింగ్ రాకేష్ కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి దర్శనానికి పోటెత్తారు.

## వరంగల్ జిల్లాలో ఎర్ర పోస్ట్‌బాక్స్‌లకు మృత్యుఘంటిక..!

- డిజిటల్ మోజులో ఉత్తరాల సంస్కృతి హత్య..
- చరిత్ర చెరిపివేత..! జిల్లాలో ఎర్ర డబ్బాలు అంతరించిపోతున్నాయి..
- పోస్ట్‌బాక్స్‌కు తాళం.. ఉత్తరాల వ్యవస్థకు ఫుల్‌స్టాప్..






**పర్వతగిరి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** ఒకప్పుడు ప్రతి గ్రామం, ప్రతి కూడలిలో కనిపించిన ఎర్ర పోస్ట్‌బాక్స్ డబ్బాలు నేడు వరంగల్ జిల్లాలో కనిపించకుండాపోతున్నాయి. ఉత్తరం అంటే భావోద్వేగం, నమ్మకం, బంధం అని నమ్మిన కాలం క్రమంగా అంతరించిపోతోంది. డిజిటల్ యుగం పేరుతో ఉత్తరాల సంస్కృతిని నిశ్శబ్దంగా సమాధి చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ లేఖలు, ఉద్యోగ దరఖాస్తులు, కుటుంబ సమాచార ఉత్తరాలు, పరీక్షా పత్రాలు అన్నీ ఒకప్పుడు ఈ ఎర్ర డబ్బాల ద్వారానే ప్రజల చేతికి చేరేవి. గ్రామీణ ప్రజలకు ఇవే జీవనాడిలా పనిచేశాయి. కానీ ప్రస్తుతం జిల్లాలోని అనేక మండలాల్లో పోస్ట్‌బాక్స్‌లు తొలగించబడ్డాయి. కొన్ని చోట్ల పాడైపోయి చెత్తకుప్పల మధ్య పడేసిన దుస్థితి కనిపిస్తోంది. "మా కాలంలో ఉత్తరం వస్తే ఊరంతా ఆసక్తిగా ఎదురు చూసేది. ఇప్పుడు పిల్లలకు పోస్ట్‌బాక్స్ అంటే ఏమిటో కూడా తెలియదు" అంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువత మాత్రం వాట్సాప్ మెసేజ్‌కే పరిమితమవుతోంది. దీని వల్ల ఉత్తరం రాసే అలవాటు, చదివే ఓపిక రెండూ అంతరించిపోతున్నాయని మేధావులు సూచిస్తూన్నారు. డిజిటల్ సౌకర్యాలు ఉన్నా, ప్రతి గ్రామంలో నెట్‌వర్క్ ఉందా? ప్రతి పేదవాడికి స్మార్ట్‌ఫోన్ ఉందా? అన్న ప్రశ్నలకు సమాధానం 'లేదు' అనే వస్తోంది. అలాంటి పరిస్థితుల్లో పోస్ట్‌బాక్స్‌లను తొలగించడం గ్రామీణ ప్రజలపై మరో అన్యాయంగా మారుతోంది. చరిత్రకు గుర్తుగా నిలిచిన ఎర్ర పోస్ట్‌బాక్స్‌లను పూర్తిగా మాయం చేయడం అంటే, ఉత్తరాల వ్యవస్థకే తాళం వేసినట్లేనని స్థానికులు మండిపడుతున్నారు. కనీసం బస్టాండ్లు, మార్కెట్ యార్డులు, గ్రామపంచాయతీల వద్దైనా పోస్ట్‌బాక్స్‌లను పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రేపటి తరాలకు "పోస్ట్‌బాక్స్" అన్న మాట పుస్తకాల్లో చదివే కథగా మాత్రమే మిగిలిపోతుంది!



పర్వతగిరిలో ఎర్ర డబ్బా ఖైదు! పోస్టాఫీస్‌ను అధికారుల తాళాల ఖానాగా మార్చేశారు. మండల కేంద్రంలో ప్రజలకు అత్యంత అవసరమైన పోస్ట్ బాక్స్ (ఎర్ర డబ్బా) అధికారుల అహంకారపు నిర్లక్ష్యానికి బలై కనిపించకుండా పోయింది. పోస్టాఫీస్ ఎదుట శాశ్వతంగా ఉండాల్సిన ఎర్ర డబ్బాను అధికారులు ఉదయం బయట పెట్టి, సాయంత్రం కాగానే లోపల పెట్టుకుని తాళాలు వేసి వెళ్లిపోతున్నారు. ఇది పోస్టాఫీస్‌నా? లేక అధికారుల వ్యక్తిగత గోదామా? అంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు ముగించుకుని వచ్చే కార్మికులు, రైతులు, విద్యార్థులు లేఖలు వేయడానికి వస్తే "బాక్స్ లేదు... రేపు రండి" అనే నిర్లక్ష్య సమాధానంతో వెనుదిరగాల్సి వస్తోంది. ఇది పూర్తిగా ప్రజాసేవను కాలితో తొక్కినట్లేనని మండిపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోస్ట్ బాక్స్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ ఇక్కడ మాత్రం ఆ నిబం ధనలను చెత్తబుట్టలో వేసి అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. పోస్ట్ బాక్స్ ప్రజల కోసం ఉందా? లేక అధికారుల సౌకర్యం కోసమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోనే ఈ దుస్థితి ఉంటే, గ్రామాల పరిస్థితి ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి శాశ్వతంగా పోస్ట్ బాక్స్ ఏర్పాటు చేసి, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ కాళిప్రసాద్ రావు జన్మదిన వేడుకలు..

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సిఎం)



**సంగెం, పిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పవన్ సాయి,గొర్లకాపరుల కన్వీనర్ జక్క చేరాలు,రంగరాజు కృష్ణ,సారమ్మ,నాలం చంద్రశేఖర్ గౌడ్ దాసరి కుమారస్వామి బోనాల గోపాల్ అబ్బరబోయిన ప్రభాకర్,రమణచారి,ఎర్రబాక శ్రీను ఓదెల శంకర్ వీరస్వామి సతీష్ సంఘ సూరయ్య బెజ్జంకి రాజు ఇమ్మడి బాబు పాశం నాగరాజు భోగి సంపత్ నరహరి సమ్మిరెడ్డి వంశి మెట్టుపల్లి రవి,తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుక.. ఆధ్యాత్మిక శాంతికి ప్రతీక..!


**– పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**





**సంగెం, పిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గవిచర్ల గ్రామంలోని శ్రీ గుండా బ్రహ్మయ్య స్వామి దేవస్థానంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆదివారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లా డుతూ.. దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని అన్నారు.శ్రీ గుండఅ బ్రహ్మయ్య స్వామి దేవస్థానంలో వివిధ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన జరగడం ఎంతో శుభప్రదమని,ఈ మహోత్సవం గ్రామ ప్రజలకు శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు అందించాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలిపారు.గ్రామాల అభివృద్ధి భౌతిక వసతులతో పాటు ఆధ్యాత్మిక విలువలతో కూడినప్పుడే సంపూర్ణంగా సాధ్యమవుతుందని,ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులందరికీ హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గూడా సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధోనికెలా రమ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రాయపర్తి ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నతకొత్తూరు పాఠశాలలో 1994-1994 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి విద్యను అందించిన ఉపాధ్యాయులు గోపాల చారీ మరియు సారయ్య, కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వితోబా కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్ మరియు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ బాల్య స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఉపాధ్యాయులను ఘనంగాసన్మానించడం జరిగింది. తాము చదువుకున్న పాఠశాలకు ఇక సదుపాయాల కల్పనలో పొందుంటామని వాగ్దానం చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం ఎదుర్కొంటున్న త్రాగునీటి సౌకర్యాన్ని అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రస్తుత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## "శ్రీ గుండా బ్రహ్మయ్య స్వామి దేవస్థానం"..లో

# ఘనంగా నూతన విగ్రహా ప్రతిష్టాప కార్యక్రమం..!







**– ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి**

**– పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ పూజారులు కమిటీ సభ్యులు**


**సంగెం, పిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గవిచర్ల గ్రామంలో శ్రీ గుండా బ్రహ్మయ్య స్వామి దేవస్థానం నూతన విగ్రహా ప్రతిష్టాప కార్యక్రమంలో ఆదివారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...భక్తి భావంతో నిర్వహించిన ఈ విగ్రహ ప్రతిష్మాపన గ్రామ ఐక్యతకు నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆలయానికి శంకుస్థాపన చేసుకొని,ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.దేవుని ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని అన్నారు. గ్రామ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అని,దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామానికి బంధువులు ఆడబిడ్డలు కుటుంబ సమేతంగా వచ్చి పూజా కార్యక్రమాలు విగ్రహాలప్రతిష్టలో పాల్గొనగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య,ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్,దేవాలయ కమిటీ చైర్మన్ కోంతం యాదగిరి,పిల్లలమర్రి కార్తికేయశర్మ,మాజీ జెడ్పీటీసీ సుదర్శన్ రెడ్డి,అచ్చ నాగరాజు,భూపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంపత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రమ శ్రీనివాసు,పత్తిపాక రమేష్,బాషిపాక యాకోబు,భాషిపాక అశోక్,ముప్పు రమేష్,యార రఘు,వెల్దండ భాస్కర్,కర్ధారి కరుణాకర్,కలీంగం,మహబూబ్ పాష గ్రామస్తులు మహిళలు బంధువులు,తదితరులు పాల్గొన్నారు



## ఆహ్వాన పత్రిక అందజేత

**రామన్నపేట, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి సోదరి అనూష వివాహం ఈనెల 25 తేదీన హయత్ నగర్ లోని వి.ఆర్.సి కన్వెన్షన్ హాల్లో వివాహం జరుగనుండగా ఆహ్వాన పత్రికను ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డికి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డితో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్‌కి సన్మానం



**ఆలేరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడ్డ మున్సిపల్ చైర్మన్ బీజాన బాలామణి భాస్కర్ కి ఆదివారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్, యూత్ అధ్యక్షులు సాయి, పోరాల సతీష్ ,ముదిగొండ ప్రదీప్ ,దూదల రాజశేఖర్, సంతోష్, శ్రీనివాస్ ,మహేష్ ,వెంకటేష్ బజరంగ్ యూత్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## గొలనుకొండ గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ కాంటస్టేడ్ సర్పంచ్ నవీన్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**ఆలేరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ సర్పంచ్ నవీన్ గౌడ్ సుమారు 100 మంది అనుచరులతో డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ,శోభన్ బాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల జన్మదిన వేడుకలు..





**భువనగిరి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పుట్టినరోజు, సందర్భంగా చింతల యువసేన మరియు వారి అభిమానుల,ఆధ్వర్యంలో భువనగిరి, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం, రాయగిరిలోని సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు,మాట్లాడుతూఅన్న అంటే నేనున్నాని ఆపదలో, ఆదుకునే ఆపద్బాంధవుడు, ఎంతో మంది యువకులకు అండగా ఉండి రాజకీయంగా భవిష్యత్తు ని ఇచ్చిన చింతల వెంకటేష్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వలపు విజయ్,దండబోయిన బలరాజ్ యాదవ్,గాజుల నవీన్, పల్లెపాటి రవికుమార్ ఎలిమినేటి మహేంద్ర రెడ్డి దోషపాటి హరీష్,కూదే శ్రీశైలం,మోతే మనోహర్ నాగారం,నరేష్ మరియు చింతల యువసేన నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్లకు మిల్ డ్రైవర్స్ యూనియన్ ఘన సన్మానం

### - ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం





**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, కౌన్సిలర్లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులను ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘమైన మిల్ డ్రైవర్స్ యూనియన్ నేతలు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, సత్యవతి,వాడపల్లి రంగమ్మ, పందిబోటి స్వప్న, వెంకటేష్, అల్వాలపురం సర్పంచ్ పోతురాజు సత్యనారాయణలకు యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన కౌన్సిలర్లు ముందుండాలని, కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ గురు స్వామి, పుల్లయ్య, రమణ, ఉప్పు శ్రీనివాసరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, రంగయ్య, అందే రమేష్, శ్రీపతి రాము,ఉపేందర్, కందికొండ వెంకన్న, బెజవాడ శంకర్, రజని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపు అన్నపూర్ణమ్మ 'శతాధిక' సంబరాలు

- ఒకే చోట ఐదు తరాల కుటుంబ సభ్యుల సందడి



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** కోదాడ పట్టణానికి చెందిన చిత్రపు అన్నపూర్ణమ్మ (105) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు 'శతాధికా సంబరాలు' నిర్వహించారు. నేటికీ ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. అన్నపూర్ణమ్మ తన జీవితకాలంలో ఐదు తరాలను మనుమలు, మునిమనుమలు చూసి ఆశీర్వదించారు. ఆదివారం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆమెకు చెందిన 108 మంది కుటుంబ సభ్యులు ఏకమై ఈ వేడుకను వైభవంగా జరిపారు. వందేళ్ల వృద్ధురాలిని సాక్షాత్తు దైవస్వరూపంగా భావిస్తూ కుటుంబ సభ్యులందరూ ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు చిత్రపు నరసింహారావు, సుశీల, సుదర్శన్ రావు, కృష్ణకుమారి, మోహన్ రావు అనసూర్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై దాడిని ఖండిస్తూ గుండాలలో బీజేపీ ధర్నా



**గుండాల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గుండాల మండల కేంద్రంలో కాటేపల్లి వెంకటరమణారెడ్డి పై జరిగిన దాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై దాడి చేయడాన్ని ఖండిస్తూ బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేపై దాడి జరగడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. హామీలు అమలు చేయకపోయినా, ప్రతిపక్షాలపై దాడులు చేయడంలో మాత్రం ముందుంటోందని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మోకు దయాకర్ రెడ్డి, వెంపటి సురేష్, మండల కోశాధికారి పరమేశ్వరి, భాజపా నాయకులు ఆవుల సాయి తేజ, చుక్క నవీన్, నరసింహ, సంగీత తదితరులు పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

### ప్రజా సేవలో కౌన్సిలర్లు... ముక్తాపూర్ 1, 2వార్డులో

# ఉచిత అంబులెన్స్, జిరాక్స్ సౌకర్యం

- ప్రజలు ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలి - కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** ప్రజల ఆరోగ్యం, విద్యకు కౌన్సిలర్ల వినూత్న చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీలోని ముక్తాపూర్ 1 మరియు 2 వార్డుల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, కొండమడుగు ఎల్లస్వామి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించడంతో పాటు, విద్యార్థులు మరియు సాధారణ ప్రజల సౌలభ్యం కోసం ఉచిత జిరాక్స్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమ ప్రారంభ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, వార్డుల ప్రజలు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అంబులెన్స్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. రాత్రింబగళ్లు ఎప్పుడైనా అవసరమైతే ఈ సేవలను





వినియోగించుకోవచ్చని చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యసేవలు ఆలస్యం కాకూడదనే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అలాగే విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునే వారు పత్రాల జిరాక్స్ కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ఉచిత జిరాక్స్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సేవే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కౌన్సిలర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు అభినందిస్తూ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ముక్తాపూర్ 1 మరియు 2 వార్డుల్లో ఈ రెండు సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోంది. అవసర సమయంలో అండగా నిలిచే ఈ చర్య ప్రజలకు మరింత భరోసాను కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రణపంగ శ్రవణ్ పూలేకు గౌరవడాక్టరేట్

### సామాన్యుడికి దక్కిన అరుదైన గౌరవం

**పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :** పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన రణపంగ శ్రవణ్ పూలే అతి చిన్న వయసులోనే సామాజిక, రాజకీయ వివిధ రంగాల్లో శక్తితో సమాజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బహుజన విద్యార్థి నాయకుడు,కవి - గాయకుడు కావడంతో శ్రవణ్ కు అరుదైన గౌరవం దక్కింది. సామజిక సేవ ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్పూర్తి అకాడమీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి చేర్చడంలో బాధితులకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేయడంలో శ్రవణ్ పాత్ర ప్రశంసనీయమని పలువురు పేర్కొంటున్నారు. స్థానిక ఎన్నికలలో యువత పాల్గొని డబ్బులేని రాజకీయాలు చేయాలని ఎంతోమందికి స్ఫూర్తిదాయకాన్ని నింపిన చిన్న వయసులోనే పలు సేవా కార్యక్రమాలు విద్యార్థి,ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న అతని ఆలోచనలు ఎంతోమంది మెదడులో చైతన్యాన్ని రేకెత్తించాయి. నిజాయితీ,



ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESEARCH SPOORTHY ACADEMY

ASIA INTERNATIONAL CULTURE RESEARCH UNIVERSITY

International Accreditation Organization IAO (USA)

Date: 21.02.2026

To:

Mr/Ms/Ms : RANAPANGA SRAVAN

Award of Honor's

We are pleased to inform you that in receipt of your application and profile has been approved by the management of ASIA VEDIC INTERNATIONAL CULTURE AND RESARCH SPOORTHY ACADEMY (Asia International Culture Research University) after scrutinizing your profile and application, we have decided to felicitate you with Honorary Doctorate Award in the category of DOCTORATE IN SOCIAL SERVICES. On the occasion of Academy. (This program details will be informed shortly) at 10 March, 2026, south India, wishing you.

All The Best

Authorised signatory

నిష్పక్షపాత ధోరణి, సామాజిక బాధ్యతతో ఆయన ప్రజల నమ్మకాన్ని సంపాదించుకోవడం ఆయనకు లభించిన అతిపెద్ద బహుమతిగా భావిస్తున్నప్పటికీ,ఇప్పుడు లభించిన గౌరవ డాక్టరేట్ ఆయన సేవలకు అధికారిక గుర్తింపుగా నిలిచింది. ఈ సందర్భంగా రణపంగా శ్రవణ్ పూలే మాట్లాడుతూ.. ఈ గౌరవం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఇది నా వ్యక్తిగత విజయమే కాదు నన్ను నమ్మి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి అంకితం అని ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచింది. ఇకపై కూడా ప్రజల పక్షాన నిలబడి నిజం కోసం నిర్భయంగా గళం విప్పుతాను అని అన్నారు. సామాజిక చైతన్యం పెంపొందించడంలో యువతలో అవగాహన కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని మేధావులు అభిప్రాయపడ్డారు. సామాజిక సేవలకు గౌరవ డాక్టరేట్ అందుకోవడం అరుదైన ఘనతగా పేర్కొన్నారు. మార్చి10, 2026న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఈఅవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఆకుల రమేష్, ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిరోజ్ థామస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు, ఫిలింయాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్,ఫిలిం ప్రొడ్యూసర్‌డ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, గూడూరి చెన్నారెడ్డి, డాక్టర్ ఆకుల మంజుల తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు తమ కృషి,సేవా భావం, నిబద్ధతతో ఉన్నత గౌరవాలను అందుకోవడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రవణ్ పూలేకు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ ఆయన భవిష్యత్ సేవలకు నూతనోత్సాహాన్ని నింపనుంది.

# శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన - కళాపకర్షణ క్రతువు

**మఠంపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** మఠంపల్లి మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం పునఃనిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన సందర్భంగా కళాపకర్షణ క్రతువు ఆదివారం గ్రామ ప్రజల సమక్షంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఈ దైవిక కార్యక్రమం జరిగింది. స్వస్తి శ్రీ చాంద్రమాన ప్రకారం విశ్వావసు నామ సంవత్సరం, ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్ర యుక్త మేష లగ్న సుముహూర్తమైన ఉదయం 10:26 గంటలకు దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తం మేరకు, ఉదయం 8 గంటల నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆలయ ప్రధాన గోపుర శిఖర కలశాన్ని విధివిధానాలతో తొలగించి,మట్టి కుండలో ఆవాహనం చేసి గర్భగుడిలో





ప్రతిష్ఠించారు. ఆగమ ధర్మశాస్త్ర నియమాలను అనుసరించి కళాపకర్షణ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పురోహితులు శాండిల్య, అర్చకులు అరవింద్, కనకదుర్గమ్మ ఆలయ పూజారి సూర్యనారాయణ మూర్తి వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ యజ్ఞ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి భక్తులు పునః నిర్మాణం కోసం ఇటుకలు అందించి పనులు ప్రారంభం చేశారు. ఈ పనులు విజయవంతంగా నిర్వహించాలని భక్తుల విరాళాలు అందించుటకు ముందుకు వచ్చారు. కార్యక్రమం అనంతరం క్రతువు లో భాగస్వామ్యులు అయిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. సుమారు కోటి రూపాయల అంచనా తో పునః నిర్మాణ పనులు జరుగుతున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

## దాడికి నిరసనగా కోదాడలో జేఏసీ ర్యాలీ

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ చాకలి కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ కోదాడలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తల్లి, కొడుకు, కోడలిపై దాడి చేసి రెండు నెలల పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐను వెంటనే తొలగించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ నాయకులు నాగేశ్వరరావు,ఎల్లయ్య, నాగేందర్,ఆదిలక్ష్మి,సురేష్ లింగయ్య,సతీష్, శ్రీను,శేఖర్ కృష్ణయ్య, యాదగిరి,స్వామి, భూమా శ్రీనివాస్,ఆతుకూరి భాస్కర్, కర్ల శివ,ఏర్పుల శ్రవణ్, కరుణాకర్, బిజెపి నాయకులు పారెల్లి మహేష్, కర్ల ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల... అపూర్వ సమ్మేళనం

**మఠంపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** మఠంపల్లి మండల కేంద్రంలో వివి హైస్కూల్లో 1985 - 86 లో 10వ తరగతి( దీ సెక్షన్) చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండలంలోని బక్కమంతుల గూడెంలో గల మామిడి తోటలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులంతా కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు కిష్టపాటి వెంకట రెడ్డి,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, బచ్చలకూరి సామెల్,పొదిల రాజు,రావిరాల జ్యానెస్, కామిశెట్టి రవికుమార్, పశ్య సుధాకర్ రెడ్డి, పశ్య జగన్ మోహన్ రెడ్డి, నంద్యాల అప్పిరెడ్డి, రామకృష్ణారెడ్డి, బోనాల లక్ష్మీ నారాయణ,మీరా సాహెబ్,అంజయ్య,రామకృష్ణారెడ్డి, ముప్పారపు వెంకటేశ్వర్లు, నగేష్, శంభయ్య, బేత కోటమ్మ ప్రతాప్ రెడ్డి, గొలమారి ఇన్నాశమ్మ, గోపు విజయ మేరీ, టెక్లా రాణి, సోములమ్మ,వాణిశ్రీ, మంగమ్మ, చంద్రకళ, బోయపాటి ఫాతిమా,గోపు మేరీ,అల్లం సుజాన, థెరిస్సా, ఆర్ విజయ, రమణ, పద్మ, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన కులస్పూర్ సర్పంచ్ గుడి జనార్దన్‌రెడ్డి




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ మోపాల్ మండలంలోని కులస్పూర్ గ్రామ సర్పంచ్ గుడి జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నాయకులు పార్టీకి బలంగా నిలబడాలని, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగా రెడ్డి, తాడేం సర్పంచ్ జిలేందర్ రెడ్డి, మోపాల్ మండల మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, నిమ్మల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు గుడి జనార్దన్‌రెడ్డిని అభినందించి, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## చలి తగ్గి ఉష్ణోగ్రతల పెరుగుదల.. వేసవి అడుగులు స్పష్టంగా!




**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లాలో చలికాలం క్రమంగా ముగిసి, వేసవి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో చలి కొద్దిగా ఉన్నప్పటికీ, మధ్యాహ్నం వేళల్లో ఎండ తీవ్రత పెరుగుతోంది. వాతావరణ మార్పులతో ప్రజల దైనందిన జీవనశైలిలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చలికాలంలో వాడిన గడ్డిపూల బట్టలకు బదులుగా ఇప్పుడు పలుచని దుస్తులు, తలపాగాలు కనిపిస్తున్నాయి. మధ్యాహ్నం వేళల్లో రహదారులపై రద్దీ కొంత తగ్గుతుండగా, నీరు, చల్లని పానీయాల వినియోగం పెరుగుతోంది.

**వ్యవసాయంపై ప్రభావం**

ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలపై కూడా ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా రబీ పంటలు మొదట వేసిన వరి గొలకలు రావడంతో కొన్ని పొట్ట దశలో ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. నీటి అవసరం పెరగనున్న నేపథ్యంలో సాగునీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

**ఆరోగ్య జాగ్రత్తలు అవసరం**

ఉష్ణోగ్రతల పెరుగుదలతో దాహం, అలసట, తలనొప్పి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. వైద్యులు ఎక్కువగా నీరు తాగాలని, మధ్యాహ్నం వేళల్లో అవసరం లేనప్పుడు బయట తిరగకూడదని సూచిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

**వాతావరణ శాఖ అంచనా**

మరిన్ని రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. మార్చి నెలలో వేడి మరింత తీవ్రంగా ఉండే అవకాశముందని అంచనా వేస్తున్నారు. మొత్తానికి చలికాలం వీడ్కోలు పలుకుతుండగా, వేసవి తన ఉనికిని చాటుకుంటోంది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ వాతావరణ మార్పులకు అనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

## రితన్య చికిత్సకు రూ.7 లక్షల ఎల్‌ఓసీ అందజేత

### – రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి సహాయం



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన చిన్నారి రితన్య వైద్య చికిత్స కోసం రూ.7 లక్షల విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆమె తండ్రి దాత్రాజుల సుమన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్య క్రమంలో ముఖ్యమని, అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. రితన్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు ఉమ్మాజి నరేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఆలోచనలే వ్యక్తిత్వ వికాసానికి మూలము

### – సిరికొండ ఎస్ఐ జాడి రామకృష్ణ







**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి )** విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ, సేవాభావం, మానవీయ విలువలు బలపడితేనే వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ పేర్కొన్నారు. ఉత్తమ ఆలోచనలే ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి మూలమని ఆయన అన్నారు. స్కౌట్స్ ఌ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ స్మిత్ లార్డ్ బాడెన్ పావెల్ 169వ జయంతి మరియు ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ ఌ గైడ్స్ పతాకావిష్కరణ, సర్వమత ప్రార్థనలు (ఆల్ ఫెయిత్ ప్రేయర్) నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ రామకృష్ణ, బడెన్ పావెల్‌తో పాటు రాబర్ట్ స్మిత్ లార్డ్ బాడెన్ పావెల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, బాల్యం నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర బాధ్యులు కె. సాల్మన్ మాట్లాడుతూ, సమాజసేవే స్కౌటింగ్ ఉద్యమం లక్ష్యమని తెలిపారు. 'మన స్నేహం' అనే ప్రధాన అంశంతో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా స్నేహం, మత సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు కృషి జరుగుతోందన్నారు. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలోచించే పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## ఎవరికి అనుమతి లభిస్తుంది?

- కామారెడ్డి రావడానికి షబీర్ ఆలీకి అనుమతి లభిస్తుందా?
- కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు ఎమ్మెల్యే రమణారెడ్డికి పరిమిషన్ లభిస్తుందా?

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 22** కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆస్తుల విషయాలపై పొలిటికల్ టర్న్ తీసుకున్న విషయం తెలిసిందే. అసలు కామారెడ్డిలో ఏం జరుగుతుంది. ప్రభుత్వ కాలేజీలో భూమిలో కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య రచ్చకుదారి తీసింది. రమణారెడ్డి శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి డిగ్రీ కళాశాల భూమిపై ఒక గుంట కూడా ఆక్రమించుకోలేదని ఆక్రమించుకున్నట్టు నిరూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని తెలియజేశారు. ఈరోజు కలెక్టర్ దగ్గరనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల గురించి చర్చించుకుందాం రా అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. సవాల్ విరుచడంతో మరోసారి కామారెడ్డి లో ఈరోజు ఏమి జరుగుతుందని ఉత్కం ఠ కొనసాగుతుంది. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడానికి పోలీసుల ఆ పర్మిషన్ లభిస్తుందా? శనివారం జరిగిన విధంగానే హౌస్ ఆర్ఎస్ చేస్తారా? అనేది చూడాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా ఏ చర్చ కైనా సిద్ధమని ప్రతి సవాల్ విసిరారు. మరి కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు ఏమైనా చేస్తారా? నేడు మున్సిపల్ చైర్మన్గా ఇప్ప ఉ మారాణి శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిపి అంగరంగ వైభవంగా పదవి బాధ్యతలు చేపట్టాలని ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశం ఉంది. కామారెడ్డి లో జరుగుతున్న పరిమాణాల దృశ్య షబ్బీర్ అలీ కామారెడ్డి కి రావడానికి పోలీసుల నుంచి పర్మిషన్ లభిస్తుందా?. లేదా ముందస్తు అరెస్టు చేస్తారా అనేది చూడాల్సి ఉంది. షబ్బీర్ అలీ వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కాబట్టి ఏదైనా అబంచనీయ సంఘటనలు జరుగుతాయని ఉద్దేశంతో కామారెడ్డి కి అనుమతి ఇస్తారా లేదా అని వేచి చూడాలి.







## 202 సర్వేనంబర్లోని భూమి కాపాడలేరా?

- 1 ఎకరం ఏడు గుంటల ప్రభుత్వ భూమి
- ఆ నా రెడ్డికి అధికారుల అండదండలు
- ఆలస్యం అయితే అందుకుపోతారు.
- కోట్ల విలువ చేసే భూమి పై కొరవడిన నిగ
- ఆస్థలంలోపేదలకుఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ఆర్మూర్, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ పట్టణంలోని 7 వార్డ్‌లోని కెవి ఆర్, కాలనిలోని సర్కార్ జాగా ఒక ఎకరం ఏడు గుంటలు కలదు ఐతే అక్కడ పట్టా భూమి కూడా ఉ ంది పట్టభూమిలో ఇల్లా నిర్మాణం కొరకు పర్మిషన్ తీసుకొని సర్కార్ జాగలో నిర్మాణం లు చేస్తున్నారు. ఒక రియల్ వ్యాపారి బిల్డర్ అవతారం ఎత్తి భూమి పట్టాదార్ యజమాని తో చేతులు కలిపి కెవిఆర్ కాలనిలో దాదాపు 24 ఇండ్ల ను నిర్మిస్తున్నారు. విషయం పలు పత్రికల్లో ప్రచురణ కావడంతో అప్పుడు అధికారులు స్పందించి సర్వే చేసి సర్కార్ జాగా అని బోర్డు పెట్టారు. అంతవరకు బాగానే ఉంది

**పట్టాభూమి వదిలి ప్రభుత్వ భూమిలోకి** కెవిఆర్ కాలనీ లో కోటర్మూర్ గ్రామానికి చెందిన ఒక చెరువు ఉంది అక్కడ కూడా అధికారులకు తెలియకుండా కొందరు చెరువు జాగా సైతం కబ్జా చేసారు. అక్కడ వెంచర్ లు కూడా వేసారు. అక్కడ భూముల విలువ చుస్తే కోట్లలో ఉంది అని తెలుసు ఏదేమైనా ప్రభుత్వ భూమి కాపాడల్సిన అధికారులు సర్వే చేసి చేతులు దూలపుకున్నారు. అధికారులు అటువైపు వెళ్ళాకాపోవడం తో అదే అదునుగా భావించి అనరెడ్డి, సర్కార్ జాగా వేసేయ్ పాగా అన్నట్లుగా ఇల్లా నిర్మాణం లు పూర్తి చేసి వాటిని అమ్మివేశారు. ఇప్పటికైనా అధికారులు సర్కార్ జాగా కాపాడి పేదలకు ప్లాట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ని కోరుతమని కాలనివాసులు ప్రయత్నలు మొదలుపెట్టారు,

## నేడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



**గాంధారి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు గాంధారి మండల కేంద్రంలో నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు అధ్యక్షత వహించనున్నారని ఆమె పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో నేడు ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలు ప్రారంభం కానున్నాయి. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జన ప్రతినిధులు, నాయకులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ రేణుక చౌహాన్ సాదరంగా కోరారు.

## బర్దిపూర్‌లో మహాత్ముల విగ్రహాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

### – పలు హామీలను ఇచ్చిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 22 (ప్రజా జ్యోతి)** డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్ముల విగ్రహాలు గ్రామాల్లో ప్రతిష్ఠించడం ద్వారా వారి భావజాలం ప్రజల మనసుల్లో నిలుస్తుందని అన్నారు. జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశం, ప్రాంతాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా తీసుకుని మేధావులుగా ఎదగాలని, మహాత్ములను ఆదర్శంగా తీసుకుని జీవన సరళిని మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బర్దిపూర్ గ్రామంలో ఇళ్లులేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి 70 గజాల స్థలం కేటాయించి గృహనిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెల్ల బాబు, ఉపాధ్యక్షుడు జాంపండ్ల నర్సయ్య, కార్యదర్శి దాసరి చందు, విగ్రహ దాతలు, ఉప సర్పంచ్ తోట మహేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గొట్టిపాటి వాసు, ఇతర ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దళిత సంఘ నాయకులు ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## ద్విచక్ర వాహనం ఢీ: ఒక్కరు మృతి




**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ని కెసిఆర్ కాలనీకి చెందిన ఎర్రోళ్ల లస్మయ్య వయస్సు 75 సంవత్సరంలు తన టీవీఎస్ బండి పై గ్రామానికి వెళ్లి తిరిగి తన నివాసమైన కెసిఆర్ కాలనీకి వస్తుండగా, మార్గమధ్యంలో రోడ్డుపై కెసిఆర్ కాలనీ కమాన్ సమీపంలో ఉదయం సుమారు 11:40 గంటల సమయంలో మోర్తాడ్ వైపు నుండి కమ్మర్పల్లి వైపు వస్తున్న టాటా టిగోర్ కారు డ్రైవర్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా వాహనం నడుపుతూ వచ్చి లస్మయ్య టీవీఎస్ బండి ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదం వల్ల లస్మయ్య రోడ్డుపై పడిపోవడంతో తలకు, రెండు కాళ్లకు, దవడ భాగానికి మరియు ఎడమ కన్ను పక్కన తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై మృతుడి కుమార్తె ఎర్రోళ్ల వసంత ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కమ్మర్పల్లి ఎస్సై శ్రీ జి. అనిల్ రెడ్డి తెలిపారు.

# అతివేగం ప్రమాదకరం




**సిద్దిపేట, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి) :** అతివేగం ప్రమాదకరమని, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే ముఖ్యమని ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ అన్నారు.సిద్దిపేట రాజీవ్ రహదారిలోని పొన్నాల ఫ్లైఓవర్ వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న 50 ఏళ్ల ద్విచక్ర వాహనదారుడిని ఏసీపీ అభినందిస్తూ, అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హైవేలపై లైన్ డిసిప్లిన్ పాటించాలి, అజాగ్రత్తగా ఓవర్‌టేకింగ్ చేయకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్, సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# ముదిరాజులు అన్నిరంగాల్లో రాణించాలి



**చిన్నకోడూరు, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి):-** ముదిరాజులు అన్ని రంగాలలో రాణించి వారి లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిభావంతులు కావాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ కోరారు. జానపద గాయకుడు స్వామి పాడిన గుజారి గుజారి జానపద పాటకు ఐదు మిలియన్ల పైచిలుకు ప్రేక్షకులు రావడంతో శాలువాతో స్వామిని సన్మానించారు. అదేవిధంగా ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దయ్యాల లక్ష్మణ్ కు పోలీస్ స్పోర్ట్స్ మీట్ బాడీ బిల్డర్ స్టేట్ సెకండ్ ర్యాంకు రావడంతో లక్ష్మణ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడి ఉన్న ముదిరాజులు విద్యావంతులుగా ఇప్పుడిప్పుడే ఎదుగుతూ అనేక రంగాల్లో ముందుకు వెళు న్నారన్నారు. ఆర్థికంగా ఎదగాలంటే విద్య తప్పనిసరని చదువును నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మేడికాయల వెంకటేశం ముదిరాజ్, ఇట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్,దూలం ముత్యం, తుమ్మల తిరుపతి, రాగి నాగరాజు, పడిగే లింగం, బాలేష్, కిషన్ తదితరులున్నారు.

## కలిసికట్టుగా ఉండి
# గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

– పాలమాకుల అంటే ప్రత్యేకమైన ప్రేమ – మాజీ మంత్రి హరీష్ రావు



**నంగునూరు ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ):-** గ్రామస్తులు అందరం కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు ఆదివారం నాడు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో దేవాలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టించారు ఈ విగ్రహ ప్రతిష్ట లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఇంకేమైనా పనులు మిగిలి ఉంటే అభివృద్ధి చేసుకుందామన్నారు ప్రత్యేకమైన ప్రేమ గొల్ల కురుమల కోసం గత 15 సంవత్సరాల క్రితమే గొర్ల దొడ్డి దగ్గర రూమ్ తో పాటు సింగిల్ ఫేస్ బుడ్డిని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు అలాగే మండలంలో ఏ అభివృద్ధి పనులు వచ్చిన మొట్టమొదటగా పాలమాకులకే మొదటి అవకాశం ఇచ్చి పాలమాకుల అభివృద్ధి కృషి చేశారన్నారు బాలవికాస ఏర్పాటు చేసుకోవడం జరిగిందని గ్రామస్తులందరికీ వాటర్ క్యాన్లను అందించడం జరిగిందన్నారు. మొట్టమొదటగా పాలమాకులలోనే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి సర్పంచ్ పోతర బోయిన ఓజాల్ నాయకులు వేణు చక్రవర్తి వేల్పుల ఐలయ్య వెంకట్ ఆంజనేయులు రాములు తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్

– కొమురవెల్లి మండల కేంద్రంలో పోలీసుల భద్రతా విన్యాసం




**కొమురవెల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలో శాంతి భద్రతలు పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసులు ప్రధాన వీధుల గుండా పర్యటించి ప్రజలకు భద్రతా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి సీఐ రమేష్, ఎస్సై తోట మహేష్ ఆధ్వర్యం వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బజార్ ప్రాంతాలు, దేవాలయ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పాదయాత్రగా సాగుతూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని, ప్రజలు పోలీసులకు సహకరించి సామాజిక సామరస్యాన్ని కాపాడాలని అధికారులు కోరారు. ఫ్లాగ్ మార్చ్‌లో స్థానిక పోలీసు సిబ్బంది, ఆర్ఏఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# నేడే అంబేద్కర్ భవన్‌లో చేర్మెన్ నగేష్ శెట్కార్ వైస్ చైర్మన్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్, వైస్ చేర్మెన్ దారం శంకర్, కౌన్సిలర్లను నారాయణఖేడ్ లోని అంబేద్కర్ భవన్ లో సోమవారం ఘన సన్మానం ఉంటుందని నారాయణ ఖేడ్ అంబేద్కర్ సంఘ నాయకులు, సంఘము అధ్యక్షులు బీమ్ సేన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11గంటలకు స్వేచ్ఛ భరత్ పితామహుడు శ్రీ సంత్ గాడ్గే బాబా 150 వ జయంతి ఉంటుందన్నారు. నారాయణ ఖేడ్ లో దళిత సంఘలా ఆధ్వర్యంలో న అంబేద్కర్ అభిమానులు, దళిత సంఘ నాయకులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరరు.




# హైదరాబాద్‌లో రైతు బడి అగ్రి షోకు తరలిన అందె రైతులు






**మిరుదొడ్డి, ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి మండల పరిధిలోని అందె గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియం లో నిర్వహిస్తున్న రైతు బడి అగ్రి షో సదస్సుకు గ్రామం నుంచి సుమారు 60 మందికి పైగా రైతులు ఆదివారం తరలివెళ్లారు. సదస్సులో రైతులు ఆధునిక సాగు పద్ధతులు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ నీటిపారుదల విధానాలు, నూతన వంగడాలు, అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, పురుగు మందుల సక్రమ వినియోగం వంటి అంశాలపై నిపుణుల ద్వారా ప్రత్యక్ష అవగాహన పొందారు. ప్రత్యేకంగా వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు, పంట కోత యంత్రాలు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, మార్కెటింగ్ విధానాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించి వివరణలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, రైతు బడి సీఈఓ రాజేందర్ రెడ్డిని కలిసి అందె గ్రామంలో పండించే కూరగాయల పంటల వివరాలను తెలియజేశారు. పలు సందేహాలను నివృత్తి చేసుకుని, తమ సాగు విధానాల్లో అనుసరించాల్సిన మార్పులపై సూచనలు పొందారు. ఇలాంటి సదస్సులు గ్రామీణ రైతులకు కొత్త దిశానిర్దేశం చేస్తూ, వ్యవసాయాన్ని లాభదాయక వృత్తిగా మార్చేందుకు దోహదపడతాయని రైతులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయ పరికరాలు నేరుగా అందించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆధునిక ఆలోచన, అధిక దిగుబడి, రైతు సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్, ప్రధాన కార్యదర్శి అందె ప్రవీణ్, ఉపాధ్యక్షుడు జక్కుల రాజయ్యతో పాటు రైతులు పక్రొద్దీన్, నర్సింహా రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్, రాజు, కుమార్, కనకయ్య, పర్శరాములు, సాగర్, భూపాల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన మల్లన్న జాతర

– ఆరవ ఆదివారం భక్తుల వెల్లువ – మల్లన్న నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం
– తలసాని దర్శనం.. కాటేజ్ గదులు పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి







**కొమురవెల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):-** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు అక్కడే బస చేసి, ఆదివారం తెల్లవారుజామున కోనేటి స్నానాలు ఆచరించి మల్లన్న దర్శనానికి క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు. మల్లన్న స్వామి మామ్మేలు స్వామి అంటూ మల్లన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు ముఖ మండపంలోని గంగరేని చెట్టు కింద ఒగ్గు కళాకారులతో పంచవర్ణాలతో పట్నాలు వేయించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు భక్తులు మల్లన్న అక్కగా భావించే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మట్టి పాత్రలతో తయారు చేసిన బోనం కుండల్లో నైవేద్యం వండి, శివసత్తుల చిందులు, ఒగ్గుడోలు చప్పుళ్ల మధ్య అమ్మవారి సన్నిధికి చేరుకుని తమ కుటుంబ సౌఖ్యసమృద్ధి కోసం ప్రార్థించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**మల్లన్నను దర్శించుకున్నా మాజీ మంత్రి తలసాని**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ ఆదివారం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.అనంతరం తలసాని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నాయని, గతంలో ప్రకటించిన 50 గదుల కాటేజ్ రూములు మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. వాటిని వెంటనే పూర్తి చేయాలని, అదనంగా 100 గదులు నిర్మిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం దేవాలయం వద్ద ప్రైవేట్ గదులు మాత్రమే ఉండటంతో ఒక్కో గదికి రూ. 1,000 నుంచి రూ. 5,000 వరకు కిరాయిలు వసూలు చేస్తున్నారని, ఇది భక్తులకు భారంగా మారిందన్నారు. మల్లన్న దేవాలయానికి ప్రస్తుతం సంవత్సరానికి సుమారు రూ. 22 కోట్ల ఆదాయం వస్తోందని, ఆ నిధులతో నూతన వసతి గృహాలు నిర్మించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుతో పాటు ఎండోమెంట్స్ శాఖతో చర్చించి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో స్వామివారికి బంగారు కిరీటం, అమ్మవార్లకు బంగారు కిరీటలు సమకూర్చినట్లు ఆయన పేర్కొన్నారు.

# అధికారులకు ఆది'వారం'.. అక్రమార్కులకు వరం..!

– కళ్లుగప్పి ఇసుక ఫిల్టర్ల దందా – ప్యాకేజీ 19 టన్నెల్ వద్దే అడ్డా




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మండలంలో ఇసుక అక్రమార్కులు రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, అక్రమ ఇసుక ఫిల్టర్ల ద్వారా కాసుల వేట సాగిస్తున్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో అధికారుల నిఘా ఉండదన్న ధీమాతో, ఆదివారాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.

**టన్నెల్ వద్దే అక్రమ అడ్డా..**

మండలంలోని మహమ్మదాబాద్, చిప్పల్తుర్థి సరిహద్దు ప్రాంతాల్లోని కాళేశ్వరం ప్యాకేజీ 19 టన్నెల్ పరిసర ప్రాంతాలు ప్రస్తుతం అక్రమార్కులకు 'సేఫ్ జోన్‌గా' మారాయి. ఇక్కడ యథేచ్ఛగా ఇసుక ఫిల్టర్లను ఏర్పాటు చేసి, కృత్రిమ పద్ధతుల్లో ఇసుకను తయారు చేస్తూ అక్రమంగా తరలిస్తున్నారు. ఈ అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురితమైనా, సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం. అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు.

**సాండ్ బజార్‌ను పట్టించుకోని వైనం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సామాన్యులకు భారం కాకూడదనే ఉద్దేశంతో 'సాండ్ బజార్' ద్వారా తక్కువ ధరకే ఇసుకను అందుబాటులోకి తెచ్చింది. అయితే, అక్రమార్కులు ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతూ, తమకంటూ ఒక ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని సొంత శైలిలో వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**ఆదివారం వచ్చిందంటే చాలు..**

ఆదివారం అధికారులకు సెలవు దినం కావడంతో మండలంలోని మహమ్మదాబాద్, చిప్పల్తుర్థి ప్రాంతాల్లో అక్రమార్కులకు అది పండగలా మారుతోంది. ఎలాంటి భయం లేకుండా ఇసుకను ఫిల్టర్ చేస్తూ రవాణా చేస్తున్నారు. అధికారుల కళ్లు గప్పి సాగిస్తున్న ఈ దందాపై స్థానికులు మండిపడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా సాగుతున్న ఈ ఇసుక అక్రమ రవాణాపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం వార్తలు ప్రచురితమైనప్పుడు మాత్రమే నామమాత్రపు తనిఖీలు చేసి, వదిలేయకుండా క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం, జాతర

### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం సర్కిల్ పరిధిలో గల ఉన్నటువంటి ప్రఖ్యాత గాంచిన చిత్తరమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మరియు జాతర కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు మరియు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యపాగ రవి, పెరుమాండ్ల రవి, ముత్యపాగ నర్సింగరావు, ఆర్ బాలరాజు, సాగర్, కూన హరి, రాజేష్, సురేష్, నర్సింగ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల చిరకాల వాంఛ సాకారమవుతోంది..

### – ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో నక్క ప్రభాకర్ గౌడ్





**శామీర్ పేట్, ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి) :** పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయిన ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన పోలోమొల్ల జ్యోతి మునేశ్,బొక్క సలెమ్మ సుమారు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొల్లబోయిన నాగమణి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, గురిజాల బాబు, ఎలకూర్తి భాను చందర్, బాణాల భూపాల్ రెడ్డి, రాజ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారంలో ముందుంటా


### – గోపాల్ ముదిరాజ్ కాలనీ అధ్యక్షులు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని కర్మన్ ఘాట్ డివిజన్ లోని మాధవ్‌నగర్ కాలనీలో నెలకొన్న కరెంట్ సమస్య పరిష్కారంలో భాగంగా విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్, బైరమలగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యకు ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎలక్ట్రికల్ శాఖ అధికారులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బందికి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమ, విజయ్, సేనా రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రణీత్, కృష్ణసాగర్, సత్తయ్య, సాగర్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్ఎంసీ ట్రీ కటింగ్ సూపర్వైజర్ ఆనంద్, ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ ప్రవీణ్, మహేందర్, నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం

### – శుభాకాంక్షలు చెప్పిన చెన్గెష్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తాండూరు పురపాల సంఘం చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులను చెన్గెష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న చైర్ పర్సన్ కుటుంబాన్ని ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని చెప్పారు. మాటకు కట్టుబడి ఉండే కుటుంబం కావడంతోనే తాండూర్ పురపాలక సంఘానికి చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. అదేవిధంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులు అన్నివేళలా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అకంపల్లి రాజు,సుదీర్ గౌడ్ లు ఉన్నారు.

## విశ్వ భారతి లా కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### న్యాయవాదులు సేవాభావంతో పనిచేయాలి: ఓయూ లా డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వరులు







**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** నేటి ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లను, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏ ఐ) వంటి సాంకేతిక మార్పులను తట్టుకుని నిలబడేలా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఓయూ లా కాలేజ్ డీన్, హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరులు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని విశ్వ భారతి కాలేజ్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. న్యాయవాదులు క్లయింట్ల పట్ల గౌరవంతో మెలగాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. న్యాయ వృత్తిలో రాణించాలంటే నిరంతర అధ్యయనం అవసరమని, రోజుకు 18 గంటల పాటు కష్టపడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వృత్తిని కేవలం ధనార్జన కోసం కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సేవ చేయాలని ఆయన హితవు పలికారు. 2022--2025 విద్యా సంవత్సరంలో న్యాయవిద్య పూర్తి చేసిన 150 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పట్టాలను అందజేశారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటూనే సమాజానికి సేవ చేయాలని, తద్వారా విద్యాసంస్థల గౌరవాన్ని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అనంత రాజమ్మ స్మారక అవార్డులను అందజేశారు. శృతి మండా గోల్డ్ మెడల్ (బంగారు పతకం). శైలజ కొండాపురం సిల్వర్ మెడల్ (వెండి పతకం). కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని సమక్షంలో విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ వేడుకలో అధ్యాపకులు గురుమూర్తి, తేజశ్రీ, కీర్తి, రమ్యశ్రీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ స్నేహితులు,కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు.

## 12 సంవత్సరాలుగా గంగారం పెద్ద చెరువు అభివృద్ధి కోసం కోట్ల నిధులు విడుదల






### సుందరీకరణ పనులు నిలుపుదల

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేసి, గుర్రపు డెక్క తొలగింపు, చెరువు సుందరీకరణ, వసతుల కల్పన కొరకు అందరం కలిసి పోరాడి పనులు పూర్తయ్యేలా చేద్దామని.. పిలుపునిచ్చిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏళ్ళు గడిచాయి, ప్రభుత్వాలు మారాయి, అధికార పార్టీల ఎమ్మెల్యే ఆయనే,కార్పొరేటర్లు వాళ్ళే పనులు మాత్రం జరగడం లేదు. తక్షణమే చెరువు పనులు ప్రారంభించి పూర్తి చేయాలి, రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయాలి లేని పక్షంలో పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుంది.... బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ 12 సంవత్సరాలుగా గంగారం పెద్ద చెరువు అభివృద్ధి కోసం కోట్ల నిధులు విడుదల, సుందరీకరణ పనులు నిలుపుదల చేశారని, దాని కారణంగా కలుషిత నీరు, గుర్రపు డెక్కతో పాటు చుట్టుపక్కల దాదాపు 4 కి.మీ.రేడియస్‌లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని,దీనివలన చందానగర్, దీప్తిశ్రీనగర్ పరిసర ప్రాంతాల్లోనీ కాలనీలలో దోమల వలన ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు, వాటితో పాటుగా పీజేఆర్ నగర్ కాలనీ రోడ్ చిన్నది ఉండటం వలన రోజు ఉద్యోగులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు తెలియజేయగా చందానగర్ బిజెపి కాంటెస్టెడ్ కార్పోరేటర్ కసిరెడ్డి సింధూరఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గంగారం పెద్ద చెరువు నాళావద్ద, పిజెఆర్ రోడ్డులో నిర్వహించిన నిరసన కార్యక్రమం లో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఇతర నాయకులు స్థానికులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏళ్లు గడుస్తున్న పనులు శూన్యమని, గంగారం పెద్ద చెరువు 25 కోట్లతో సుందరీకరణ అని ప్రజలను నమ్మించి, పనులు గాలికి వదిలేసి కబ్జాలపై, అధికారం కాపాడుకోవడంపై దృష్టి సారించారని అన్నారు, గంగారం చెరువు మొత్తం 112 ఏకరాలు, ఇప్పుడు ఎంత ఉంది,ఎంత కబ్జా అయింది , హైడ్రా కు ఇవేమీ పట్టవా అని నిలదీశారు, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క , దోమల వల్ల కాలనీ వాసులు బయటకి వచ్చే తిరిగే పరిస్థితి లేదని, చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకు డెంగ్యూ,జ్వరాల భారిన పడుతున్నారని తెలియజేస్తూ, 2023 వరకు 38 చెరువుల సుందరీకరణ కు 43 కోట్ల ఖర్చు అని ప్రకటన ఇవ్వగా, 27 కోట్లు శాంక్షన్ అయితే 7 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విడుదలైన నిధులను దుర్వినియోగం చేసిన ఘనత మన ఎమ్మెల్యే, కార్పొరేటర్లకే దక్కుతుందన్నారు, ఇదొక్కటే కాక అపర్ణ నుండి ఆర్ఎస్ బ్రదర్స్ వరకు రోడ్ చిన్నది అవడం వలన విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని, ప్రజలు ,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రోడ్ పనులకు శంకుస్థాపన చేసినా కూడా పనులు మాత్రం శూన్యమని,తక్షణమే చెరువు క్లీనింగ్, సుందరీకరణ, వసతుల కల్పనపై దృష్టి సారించాలని అధికారులను హెచ్చరిస్తూ, వీటితో పాటు రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని,చెరువుల సుందరీకరణ పేరుతో చెరువుల కబ్జా, పచ్చదనం పరిశుభ్రత పేరుతో పార్కుల కబ్జాలు చేస్తున్నారని, అభివృధి కోసం పార్టీలు మారుస్తున్నారు. కానీ అభివృధి జరగట్లేదు ,మన కాలనీలు బస్తీలు మారట్లేదని, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధి వచ్చేలా, బీజేపీ కి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని, అభివృధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీల ప్రజలు,రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ 10న దరువు జాతరను..విజయవంతం చేయండి

### – తెలంగాణ ఉద్యమాన అగ్ర భాగాన నిలిచింది దరువు : విమలక్క – దరువు కళా బృందం సాంస్కృతిక సేవ వెలకట్టలేనిది : పాశం యాదగిరి – 25 యేండ్ల దరువు చరిత్ర గొప్పది: ప్రుధ్వీరాజ్ యాదవ్






**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి) :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో దరువు కళాబృందం పాత్ర చాలా గొప్పదని, అలుపెరుగని పోరాటం చేసిన చరిత్ర దరువు కు ఉందని పలువురు ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. మార్చి 10 రవీంద్ర భారతి హైదరాబాదులో జరిగే జరుగు జాతర తెలంగాణ సాంస్కృతికి సంబరాల గోడ ప్రతిని నేడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా గాయని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క మాట్లాడుతూ దరువు సంస్థ నుంచి అనేక పాటలు వచ్చాయని అందులో వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని ఆ పాటలేని ధూంధాం లేదని దరువు చరిత్రను కొనియాడారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజా కళలకు ప్రాణం పోస్తుంది దరువు కళాబృందం అని దరువు అంజన్న దరువు ఎల్లన్న తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు నడిపారని వారి త్యాగం వెలకట్టలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల త్యాగంతోనే తెలంగాణ సఫలం అయిందని ఆ విద్యార్థి ఉద్యమంలో దరువు పాత్ర చురుకైనదని, అందులో నేను సైతం భాగం కావడం గర్వించదగ్గ విషయమని దరువు యొక్క సేవలను కొనియాడారు. దరువు కళా బృందం వ్యవస్థాపక అధ్యక్షులు దరువు ఎల్లన్న మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ ఉద్యమ కావడిని కింద దించితే పుస్తకాలు పక్కన పెట్టి ఉద్యమ కావడిని భుజాన మోసింది విద్యార్థులేనని అలాంటి విద్యార్థి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి విద్యార్థి జేఏసీని ముందు నడిపించింది కూడా దరువు సంస్థ నే.. సంస్కృతిక పోరాటాన్ని నడిపించింది, కూడా ఆనాడు దరువు సంస్థ నే అని.. ఆనాటి ఉద్యమ రోజులను గుర్తు చేసారు, సమాఖ్య వాదులకు చెమటలు పట్టించిన ఘనత ఉస్మానియా ఉద్యమానిది అని ఆ ఉద్యమం లో కీలకపాత్ర పోషించడం గర్వశీగా ఉందని తెలియజేసారు, మార్చ్ 10 న దరువు సంస్థ 25సంవత్సరాల వేడుకలను కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నామని తెలియజేసారు, ఉద్యమకారులు, కలకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. దరువు అంజన్న మాట్లాడుతూ.. ఉద్యమంలో అనేక కార్యక్రమాలు చేసిన సంస్థ యొక్క రాజతోత్సవాలు ఘనంగా నిర్వహించడనికి సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమానికి, ఉద్యమకారులు, ప్రముఖ కవులు కళాకారులు,ప్రజా సంఘాలు, మరియు సంస్కృతిక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు మరియు అనేకమంది ప్రభుత్వ పెద్దలు హాజరువుతున్నట్టు తెలియజేసారు, వివిధ కళారుపాలతో రోజు అంతా సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమ పాటలు, సామజిక గేయాలు, వివిధ కళాబృందాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు దరువు అంజన్న తెలియజేసారు,ఈ కార్యక్రమం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ కేతురు వెంకటేష్, వ్యవస్థపాక సభ్యులు ఎంపీడీఓ దమ్మని రాము, ప్రముఖ వాగట?గ్గియాకారుడు వరంగల్ రవి,ధూమ్ ధామ్ వ్యవస్తాపకుడు అంతడుపుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్ సి డిపార్ట్మెంట్ సిద్దిపేట జిల్లా చైర్మన్ కొండపాక విజయ్ కుమార్, నరేష్ ప్రముఖ కళాకారులు జవ్వాజి ప్రవీణ్, కొండుకూరి రాజు, రాకేష్, క్రాంతి, సురేష్, శ్రీను, రాహుల్, నర్సింహా, వేణు, కుమార్, వెంకటేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 22. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై ఆదివారం తుకారాం గేట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసంలో కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రజల సమస్యలను సావధానంగా విని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పలువురు స్థానికులు తమ కుటుంబ శుభకార్యాలకు రావాలని ఎమ్మెల్యే ని ఆహ్వానించగా, ఆయన ఆహ్వాన పత్రాలను స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

### కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి) :** కూత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజులరామారం ఉషోదయ కాలనీలో దేగల సతీష్ బాబు ఆధ్వర్యంలో నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిర కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, అనంతరం వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన దేగల సతీష్ సతీష్ బాబును కూన శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఘనంగా గజస్తంభ ఆవిష్కరణ, కళ్యాణ మహోత్సవం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 22. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 2వ వార్డు రసూల్ పురా, ఇందిరమ్మ నగర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం గజస్తంభ ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గజస్తంభ ఆవిష్కరణ అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బీజేపీ అధ్యక్షులు శ్రవణ్, మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, ఇతర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది.



## దక్షిణ భారత యాదవ ప్లీనరీ విజయవంతం చేయాలి...

- చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్స్ కల్పించాలి ...
- యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా శాఖ అధ్యక్షులు

బల్కం మల్లేష్ యాదవ్...

రాయికల్ ఫిబ్రవరి 22, (ప్రజా జ్యోతి), జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వం లో హైదరాబాద్ లో ఈనెల–28 న జరిగే దక్షిణ భారత యాదవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం రాయికల్ ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవులకు, బిసి లకు గుర్తింపు లభిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు, బి.సిలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని అన్నారు. తెలంగాణ లో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల, మేకల,






పశువుల కాపరులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యమాల తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల–28 హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి కి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమం లో యాదవహక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, యూత్ రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్, జక్కుల స్వామి యాదవ్, కాశవేని రమేష్ యాదవ్, గంగాధర్ యాదవ్, రెడ్డి యాదవ్, వేల్పుల రాజ గంగారాం యాదవ్, పీలి మల్లేషం యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులపై మాజీ సర్పంచ్ ఆవేదన

### సబ్ ట్రెజరీలో నిలిచిన బిల్లులు



కొడిమ్యాల,ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి): మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలో 2023–24లో సిడిపి, ఎస్డీఎఫ్, 15వ ఆర్థిక సంఘం, డిఎమ్ఎఫ్టీ నిధులతో నిర్మించిన భవనాల బిల్లులు ఇప్పటికీ చెల్లింపుకాకపోవడంతో మాజీ సర్పంచ్ కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఏప్రిల్లో చెక్కులు అందజేసి జగిత్యాల సబ్ ట్రెజరీలో జమ చేసినప్పటికీ ఖాతాల్లో నగదు జమ కాలేదని తెలిపారు. ఫ్లడ్, ఎన్ఆర్ఈజీఏఎస్ పనుల బిల్లులు కూడా పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వం స్పందించి వెంటనే చెల్లింపులు చేయాలని కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

రాయికల్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి). ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి,కొడిమ్యాల రమ కుటుంబాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.మృతి పట్ల వివరాలు తెలుసుకొని



మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్,కడకుంట్ల నరేష్,మున్ను,పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి,బాపురపు రాజీవ్, కాశవేని రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## "అంబేద్కర్" పరీక్షల నిర్వహణ "అమోఘం"

మెట్ పల్లి, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి): ఈ నెల 17 వ తేదీ నుంచి ప్రారంభమైన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ (జే డి) డాక్టర్ రాజేందర్ రెడ్డి కితాబిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని (46) ఆదివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రెగ్యులర్ పరీక్షల మాదిరి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను నిర్వహిస్తున్నారని,



అందువల్ల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు పోటీ పరీక్షలలో పాల్గొనడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అధ్యయన కేంద్రంలో పరీక్షల నిర్వహణ పటిష్టంగా ఉందని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతున్నారని, రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా పరీక్షలు రాస్తున్నారని ఆయన కొనియాడారు.పరీక్షల నిర్వహణ పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, కళాశాల అంబేద్కర్ కో – ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ లను జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈయన వెంట సిబ్బంది కొమురయ్య , కళాశాల పరీక్షా కేంద్రం పరిశీలకులు సత్యనారాయణ ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీర్పూర్ పీఎం శ్రీ పాఠశాలకు జిల్లా స్థాయి 'స్వచ్ఛ హరిత విద్యాలయం' పురస్కారం

బీర్ పూర్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): విద్యాబోధనతో పాటు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న బీర్పూర్ మండల



కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల జిల్లా స్థాయి 'స్వచ్ఛ హరిత విద్యాలయం' పురస్కారానికి ఎంపికైంది. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి కె. రాము చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర స్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఈ అవార్డును అందుకున్నారు.

కేవలం విద్యకే పరిమితం కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక వసతులు, పర్యావరణ హిత కార్యక్రమాల వల్ల ఈ పురస్కారం దక్కినట్లు అధికారులు తెలిపారు.

–కిచెన్ గార్డెన్: సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేస్తున్న తోటలోని ఆకుకూరలు, కూరగాయలను పీఎం పోషణ (మధ్యాహ్న భోజనం)లో అందిస్తూ పౌష్టికాహారాన్ని చేరవేస్తున్నారు.

=మౌలిక సదుపాయాలు: మినరల్ వాటర్ సౌకర్యం, ఫ్లవర్ గార్డెన్, పకడ్బందీగా శానిటేషన్, మరియు ప్రతి తరగతి గదికి డస్ట్ బిన్ ఏర్పాటు చేశారు.

★ నీటి పొదుపు & ఇంధనం: రైన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానెల్స్, వేస్ట్ వాటర్ మేనేజ్మెంట్ ద్వారా వనరుల పొదుపు చేస్తున్నారు.

–వ్యర్థాల నిర్వహణ: పైప్ కంపోస్ట్, వర్మి కంపోస్ట్ ద్వారా తడి చెత్తను ఎరువుగా మార్చి మొక్కలకు వాడుతున్నారు.




పాఠశాలలో నెలకొన్న పరిశుభ్రత, ఎకో–క్లబ్ కమిటీ పనితీరును గుర్తించిన ప్రభుత్వం, సర్వేలో 5–స్టార్ రేటింగ్ ఇచ్చి ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా విద్యాధికారి కే రాము, ఏ ఎం ఓ సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ కోరుట్ల మహేష్, సెక్టోరల్ ఆఫీసర్ చిప్ప సత్యనారాయణ మరియు పరీక్షల విభాగం అధికారి పి. నరేందర్ మరియు 18 మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు, పాఠశాలకు అవార్డు వచ్చినందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## మండేపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

తంగళ్ళపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి) శ్రీ భవానీ ఐ క్లినిక్ & ఆప్టికల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం సర్పంచ్ గాదగోని సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఇట్టి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చుపు దూరం చూపు తలనొప్పి మెడనొప్పి మరియు మోతి బిందువు మొదలగు అన్ని కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్నా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు మరియు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. సుమారు 30 మంది ఈ



కంటి పరీక్షలు నిర్వహించగా నలుగురికి ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్ ఉపసర్పంచ్ యాస సందీప్, అమరాగొండ ప్రభుదాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.



## పక్షవాతంతో బాధపడుతున్న న్యాయవాదికి ఆలయ ఫౌండేషన్ వీల్చైర్ అందజేత

వీణవంక, ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది వీరవేన కుమార్ అనారోగ్య కారణాలతో రెండు కాళ్లు పక్షవాతానికి గురై ఇంటికే పరిమితమయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడుతున్న ఆయన,,ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ను సంప్రదించగా, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో వీరవేన కుమార్కు ఆదివారం వీల్చైర్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల అంజి, వీరవేన సమ్మయ్య, రాజమోహన్, పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఫౌండేషన్ సేవలను అభినందించారు.

## శంభుస్వామి జాతరలో చలివేంద్రం ఏర్పాటు




చొప్పదండి, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణం శివకేశవ ఆలయం శంభు స్వామి జాతరలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దన్న ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా శంభుని జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వేకువ జాము నుండే శివ కేశవులను భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవం, పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ, ఫిబ్రవరి, 22: ప్రజా జ్యోతి. చందుర్తిమండలకేంద్రంలోఇటీవలనూతనంగానిర్మించినమల్లికార్జునస్వామిఆలయంలోవిగ్రహాప్రతిష్టపనమహోత్సవంలోప్రభుత్వఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొనిప్రత్యేక పూజలునిర్వహించారు.ఈకార్యక్రమంలోమార్కెట్కమిటీచైర్మన్,చేలుకల.తిరుపతి పటేల్, చేలుకల. గంగాధర్ పటేల్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్నాయకులు,పాల్గొన్నారు.



## ఎలుగుబంటి మాస్క్ ధరించిన వ్యక్తిని చూసి కోతులు భయంతో పరుగులు

శంకరపట్నం, ఫిబ్రవరి22( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను ముప్పు తిప్పల పెడుతూ, ఇండ్లపైన చేరి బేంబెలెత్తిస్తున్న వానరాలను తరమాడనికి కరీంపేట్ గ్రామపంచాయతీ పాలకవర్గ వినూత్నంగా ఆలోచించి ఎలుగుబంటి మాస్క్ ను తెప్పించి. ఆ మాస్క్ ను ఒక వ్యక్తికి ధరింపజేసి గ్రామంలోని పలు వార్డులో తిరుగుతూ కోతులను తరిమి కొట్టారు. ఎలుగుబంటి మాస్క్ ధరించిన వ్యక్తిని చూసి కోతులు భయంతో పరుగులు పెట్టాయి. త్వరలోనే మరిన్ని మాస్కులు తెప్పించి కోతుల బాధను కొంతైనా తగ్గించే ప్రయత్నం చేస్తామని సర్పంచ్( శ్రీలత ) ఉప సర్పంచ్ చింతం రాజేశం, వార్డు సభ్యులు తెలిపారు. మరియు , మొలంగూర్, గుడాటిపల్లి ,మక్త,చింతలపల్లి ఆముదాలపల్లి, రాజాపూర్ నల్ల వెంకయ్య పల్లి ,గ్రామ ప్రజలు ఇలాంటి మాస్కులు ధరించి,మా గ్రామంలో కూడా చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు



## గ్రామ సమగ్ర సంక్షేమ సాధనలో మహిళ నాయకత్వం కీలకం

శంకరపట్నం : ఫిబ్రవరి22( ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం జాతీయ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఈనెల 16 నుండి 19 వరకు జరిగిన ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమంలో శంకరపట్నం



మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత తిరుపతి పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో మహిళా నాయకుల సామర్థ్యాలను పెంపొందించడం, స్థానిక పాలనలో వారి పాత్రను బలోపేతం చేయడం, మహిళా సాధికారతకు దిశానిర్దేశం చేయడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర సంక్షేమం సాధనలో మహిళా నాయకత్వం కీలకమని ఈ కార్యక్రమం స్పష్టం చేసిందన్నారు. మహిళా నాయకత్వానికి ,శక్తినిచ్చే ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి సందేశం తెలిపారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్,ఆర్థిక సహాయం

శంకరపట్నం, ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లోని ఆముదాల పల్లి



గ్రామానికి చెందిన ఎటపు సమ్మయ్య అనే వ్యక్తి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి సర్పంచ్( తాళ్ల పెల్లి మొగిలి ) 5000 రూపాయలు అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. సమ్మయ్య కుటుంబ సభ్యులు సర్పంచ్ మొగిలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల మాజీ అధ్యక్షులు ( పెద్ది శ్రీనివాస్ రెడ్డి ) గడ్డం ఓదెలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు దొంగల మహేష్, దొంగల శ్రీనివాస్, కనబోయని రవి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

రాయికల్ ఫిబ్రవరి 22 , (ప్రజా జ్యోతి) , రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం





నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో,గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం,రథోత్సవం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు.

స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు–రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు.

ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలకవర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ గుర్రం మహేందర్–భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి,నాయకులు జక్కుల చంద్రశేఖర్,జక్కుల సాగర్, ఏనుగు ముత్యం రెడ్డి నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జెడ్పీ ఉన్నత పాఠశాల – చీకోడ్ విద్యార్థిని

ముస్తాబాద్, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి ): జెడ్పీ ఉన్నత పాఠశాల – చీకోడ్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పర్స శ్రావణి (తండ్రి: రమేష్) ముఖ్యమంత్రివారి కప్ క్రీడా పోటీలు 2025–26లో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం.



ఈ సందర్భంగా కుమారి శ్రావణి మరియు ఆమె శిక్షకులు రమేష్ సార్ (పాఠశాల సహాయ ఉపాధ్యాయులు – ఆంగ్ల విభాగం) ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు హృదయపూర్వకంగా అభినందించారు.

రాష్ట్ర స్థాయిలో కూడా శ్రావణి మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## సారంపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తంగళ్ళపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి) సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య ,పాలకవర్గం వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిన్న



పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిరీష మల్టీ స్పెషలిటీ హాస్పిటల్,సిరిసిల్లా చిల్డ్రన్ డాక్టర్ డాక్టర్ రాకేష్ గారి సహకారం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని చిన్న పిల్లలకు ఓపీ మరియు మందులు పంపిణీ చేసిన హాస్పిటల్ యాజమాన్యం,గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల హాస్పిటల్ యాజమాన్యనికి,గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య,వార్డ్ సభ్యులు ఎండీ.ఖాదర్,బుర్ర భారతవ్వ,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,ఎండి.హనీఫ్,కోల గంగారాం,బరిగేలా రాజు,ప్రభాకర్,వినేశ్,ప్రవీణ్,అభిషేక్,రాము తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు, గృహప్రవేశమహోత్సవం లో విప్.



వేములవాడ, ఫిబ్రవరి, 22:ప్రజా జ్యోతి. వేములవాడ పట్టణ పరిధిలోని 13వ వార్డు కోనయపల్లిలో నిర్వహించినఇందిరమ్మఇల్లుగృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆది.శ్రీనివాస్,పాల్గొనిలబ్ధిదారుల కుశుభాకాంక్షలు తెలిపారు. అనంతరంవారికినూతనవస్త్రాలుఅందజేశారు.ప్రభుత్వంపేదప్రజలకుగృహస్వప్నాన్నినెరవేర్చేలక్ష్యంతోచేపట్టిన ఇందిరమ్మఇల్లుపథకం ద్వారాఅనేకకుటుంబాలుసొంతింటిసంతోషాన్నిపొందుతున్నాయనివారుపేర్కొన్నారు.వేములవాడమునిసిపల్,చైర్మన్,పుల్కమ్.రాజు.వైస్చైర్మన్,నరాల.శేఖర్,రామతీర్థపు. హరీష్, వార్డ్ కౌన్సిలర్. నీలమ్మ, కౌన్సిలర్, కొండా. శేఖర్, గ్రామప్రజలు కాంగ్రెస్నాయకులు, పాల్గొన్నారు.

### నేడు వైభవంగా గంగారంలో
# సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర
### - మూడు రోజుల పాటు ఉత్సవాలు



**సత్తుపల్లి22 ఫిబ్రవరి(ప్రజా జ్యోతి)** మండలం పరిధి లోని గంగారం గ్రామం లో గల రాము గోవిందపురం లోని కొమ్మరం భీమ్ కాలని ,గ్రామంలో వెలసిన శ్రీ సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈ నెల సోమవారం నుండి 26వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ సర్వం సిద్ధం చేసింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం గ్రామమంతా పండుగ వాతావరణంలో ముస్తాబైంది. ప్రారంభమయ్య ఉత్సవాలుమొదటి రోజు సోమవారం మంగళవాయిద్యాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలతో పాటు గండ దీపారాధన నిర్వహిస్తారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని హారతులు సమర్పిస్తారు. మంగళవారం భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు, హారతులు ఉంటాయి. సాయంత్రం భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. బుధవారం అమ్మవార్లకు మహా పూజలు, హోమాలు, పొంగళ్ల నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది. ముగింపు రోజు గురువారం మధ్యాహ్నం 1 గంటకు జాతరలో ప్రధాన ఘట్టమైన "ఎడ్లు" (ఇందు) కార్యక్రమం నిర్వహిస్తారు. ఆధ్యాత్మిక గురువుల సమక్షంలో.. ఈ మహోత్సవాలు గుడి పూజారి తిరుపతి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ వేడుకలకు ఆధ్యాత్మిక గురువులు కూరం రవణ దేవుడమ్మ, ఎదురు నాగిరెడ్డి స్వామి, నాని గురువు చౌదరి, చెరుకుపల్లి శివస్వామి, కాకర్ల గాయత్రి తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వసతి, పారిశుధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పూర్తి చేశారు. పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## విజయ్ బాబును కలిసిన కౌన్సిలర్ నసీమా షరీఫ్



**సత్తుపల్లి 22ఫిబ్రవరి(ప్రజా జ్యోతి)** ఇటీవల ప్రకటించిన మున్సిపల్ ఎన్నికల ఫలితం లో గెలుపొందిన ఏడవ వార్డు నసీమ షరీఫ్ గెలిచిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ను మర్యాదపూర్వకంగా తన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై అభిమానంతోటి,మీ మీద నమ్మకం తోటి గెలిపించారు కాబట్టి స్వచ్ఛమైన పరిపాలన ప్రజలకు అందించి, ఏడవ వార్డు అభివృద్ధిలో ముందు ఉంచాలని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఆంగోతు రామారావు, సూర్య,సారధి, స్వప్న, హమీద్‌లు ఉన్నారు.

## ఉత్తమ కవిగా వీరబాబుకు ఘన సన్మానం





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ఘన సన్మానం పొందారు. ప్రపంచ తెలుగు కవుల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో నిర్వహించిన సదస్సులో తన ప్రతిభ ను కనపరిచారు.దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ తెలుగు సాహిత్య అకాడమీ, సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ.విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరబాబు మాట్లాడారు.... తనకు ఎన్నో అవార్డులు, సన్మానాలు జరిగినప్పటికీ, వెంకయ్య నాయుడు తన సాహిత్యం ను మెచ్చుకుని... భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గుండె హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి)** పట్టణంలోని ప్రముఖ కంటి డాక్టర్ జూపల్లి సీతారామారావు వారి తనయుడు జూపల్లి వెంగళరావు,స్నిగ్ధ వారి ఆధ్వర్యంలో గుండె హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆదివారం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి రోజు,రోజుకి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందటం అదృష్టమని, ప్రముఖ డాక్టర్లు ఇలా హాస్పిటల్స్ నిర్మిస్తే,ఏ ఇబ్బంది ఉన్నా ఇక్కడ ప్రాబ్లం క్లియర్ అవుతుందని, దీని ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడతాయని, సమయం ఖర్చు,ఆదా అవుతుందని తెలియజేశారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సౌకర్యం అందించి, ఉత్తముమైన పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రముఖ డాక్టర్ లు పాల్గొన్నారు.





# పట్టణ ప్రజలకు చక్కటి పాలన అందించండి
### - అందంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది: మంత్రి పొంగులేటి - మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన పొంగులేటి







**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్యానెల్ కైవసం చేసుకోగా, గెలుపొందిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా బేగం కమల్,బొంతు సుమలత, స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ మంత్రి పొంగులేటిని ఖమ్మం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మున్సిపల్ చైర్పర్సన్,వైస్ చైర్పర్సన్ వారితోపాటు పాలకవర్గాన్ని పూలమాలలో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తక్కువకాలంలోనే, ప్రజాదరణ ఉన్నదని, ప్రజలందరూ మిమ్మల్ని ఇష్టపడి, కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుకున్నారు, కాబట్టి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కావాలని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజలందరి కి ఉత్తమమైన కాంగ్రెస్ పాలన అందించి, అభివృద్ధి పథంలో సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధికి తోడుగా మేమందరము ఉన్నామని వారికి తెలియజేశారు. నమ్మకమైన పరిపాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

# జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి
### - ఉద్యమకారులకు తామరపత్రం, 250 గజాల స్థలం కేటాయించాలి - తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహా లో పెన్షన్ రూ.25 వేల ను చెల్లించాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం ఉద్యమకారుల జేఏసీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రం ను అందించాలని కోరారు. ..ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం, ఉచిత రైలు, బస్సు, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కు ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కాకామాను మల్లిఖార్జున్రావు, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, జీ.ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మీడియా టీం ఘన విజయం
### - 90 రన్స్ లక్ష్యాన్ని 13ఓవర్లలో చేదించిన మీడియా టీం



**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి లోని జేవిఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం టీ 20 క్రికెట్ మ్యాచ్ సీనియర్ జర్నలిస్టు బివి రామారావు(టివి 9) నేతృత్వంలో సత్తుపల్లి మీడియా వర్సస్ గంగారం బెటాలియన్ పోలీస్ టీం మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో సత్తుపల్లి మీడియా టీం 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన బెటాలియన్ టీం ముందుగా బ్యాటింగ్ కు దిగి 15 ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. బౌలింగ్ లో బేతి ఆనంద్ (బిఆర్కే), చీపు గంగాదర్ (టివి5), నిమ్మగడ్డ శ్రీకాంత్ (ప్రజాపక్షం) 2 వికెట్లు, లింగగిరి రామకృష్ణ(టి న్యూస్) 2 వికెట్లు, రాంబాబు(సివిఆర్ న్యూస్)2 వికెట్లు, దార్ల సురేష్ (బిగ్ టీవి) 3 వికెట్లు సాధించారు. అనంతరం 90 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన మీడియా టీం ఓపెనర్లు శ్రీకాంత్, బర్రె రామకృష్ణలు త్వరగా పెవిలియన్ కు చేరినా లింగగిరి రామకృష్ణతో కలిసి టీం కెప్టెన్ చీపు గంగాదర్ ఒక్కో పరుగు చేరుస్తూ మధ్యలో ఫోర్లు, సిక్సర్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. లక్ష్య ఛేదనకు 7 పరుగుల దూరంలో కెప్టెన్ గంగాదర్ అవుట్ కాగా,5వ నంబర్ బ్యాటర్ దార్ల సురేష్ మిగిలిన పని పూర్తి చేసి 13ఓవర్లలో 90 పరుగులు చేదించి మీడియా టింకు విజయానందించారు. బ్యాటింగ్, బౌలింగ్ లో అద్భుతంగా రాణించిన లింగగిరి రామకృష్ణ ఆల్ రౌండర్ పాత్ర పోషించాడు. ఫిల్డింగ్ లో గురవయ్య(10టివి), రాంబాబు(సివిఆర్), మారోజు అశోక్(మహా న్యూస్),బర్ల రామారావు(టివి9), కలవకొలను సతీష్(జర్నలిస్ట్ టివి), రామారావు (ప్రైమ్9న్యూస్) లు రాణించారు, కీపింగ్ లో బర్రె రామకృష్ణ(రాజ్ న్యూస్) అద్భుతమైన క్యాచ్ లు, స్టంపింగ్ తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. విజయం సాధించిన మీడియా టీంను విజయవాడ నుంచి వచ్చిన అంతర రాష్ట్ర క్రికెట్ క్రీడాకారులు అభినందించారు. అనంతరం సత్తుపల్లి సీనియర్ జర్నలిస్టు షేక్. ఖాదర్ బాబా(ఆంధ్రప్రభ) చేతుల మీదుగా రన్నర్స్ టీమ్ బెటాలియన్ పోలీస్ క్రీడాకారులకు ట్రోఫీ ని అందించారు. సత్తుపల్లి మీడియా టీమ్ కు విన్నర్స్ ట్రోఫీ ను బహుకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మీడియా తరుపున బీవీ రామారావు మాట్లాడుతూ సత్తుపల్లి మీడియా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం వార్తల సేకరణలో బిజీగా గడుపుతూ, ఉద్యోగరీత్యా పోలీసులు కూడా మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రికెట్ ఆటతో ఆట విడుపుగా సరదాగా మానసిక ఉల్లాసం కోసం క్రీడలు చాలా దోహదపడతాయని, అందుకోసం క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహవంతంగా ముందుకు రావాలని సూచించారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

- వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం
- రామ్ నారాయణకు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి
- సమస్యలు పరిష్కరించాలని కోరిన టియుడబ్ల్యూజేఐజేయు బృందం
- కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని,దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు,జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అమ్మ రుణం ఎన్ని జన్మలైనా తీర్చలేనిది

**పాల్వంచ ,ఫిబ్రవరి 22,ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు సతీమణి ఎం ఉమాదేవి పాల్వంచ పట్టణం 9వ డివిజన్ పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివాసి పేద మహిళలకు కూతుర్లతో కాళ్లు కడిగి సన్మానం చేయించారు, అనంతరం మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకుటుంబంలో అమ్మ పాత్ర అన్నిటికంటే ముఖ్యమైనదని, కుటుంబాన్ని నడపడంలో అన్ని విధాలుగా కృషి చేస్తూ బిడ్డల భవిష్యత్తుకై సర్వం త్యాగం చేస్తున్న మాతృమూర్తులు అమ్మానాన్నలని. వారి త్యాగం వల్లనే పిల్లలు గొప్పవాళ్లుగా ఎదగగలుగుతారని అందుకే ఇంటా, బయట అన్నింట గెలిపించగల అమ్మ గొప్పదనాన్ని సాటేందుకు కూతుర్ల చేత తల్లులకు సన్మానం జరిపి తల్లుల నుండి పిల్లలకు దీవెనలు అందించేందుకు మా యొక్క కృషి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సుహానా, అయాన్స్, ప్రసన్న కుమారి సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, పద్మ, గ్రామస్తులు సుధారాణి, సుజాత, సుమలత, సుధా, చిట్టెమ్మ, భద్రమ్మ, సావిత్రి, రోజా, లలిత తదితరులు పాల్గొన్నారు.





# ఆదర్శ నగరంగా తీర్చి దిద్దుతా

## ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు

## నగర కొలగాని శ్రీనివాస్

## కరీంనగర్ మేయర్‌గా బాధ్యతల స్వీకారణ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి )
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని నగర





మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది మేయర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తొలి సంతకం రూ.49 లక్షల అభివృద్ధి పనులపైపదవీ స్వీకారం అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేశారు. నగర ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తనకు మేయర్ పదవి బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరియు జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ ప్రజలు బిజెపి పార్టీపై నమ్మకం ఉంచి నగరపాలక సంస్థ బాధ్యతలు అప్పగించారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని, కరీంనగర్‌ను ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# భారత ప్రతిభను ఇతర దేశాలకు ధారపోస్తున్నాం'

## పిట్రోడా వ్యాఖ్యలపై బీజేపీ ప్రతివిమర్శలు

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. భారత్ ప్రపంచ దేశాలకు ప్రతిభను అందించే కేంద్రంగానే మిగిలిపోయిందని దుయ్యబట్టారు. సొంతంగా గ్లోబల్ టెక్నాలజీ ఉత్పత్తులను సృష్టించలేకపోయిందని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై అధికార బీజేపీ తీవ్రస్థాయిలో స్పందించింది.ఒక యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సామ్ పిట్రోడా భారత సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 150 కోట్ల జనాభా కలిగిన దేశం ఇప్పటికీ విదేశీ సాంకేతికతపై ఆధారపడటం దురదృష్టకరమని అన్నారు. 'మనం భారీ స్థాయిలో యువ ప్రతిభను సృష్టించాం, కానీ అది ఇంకా 'ముడి' రూపంలోనే ఉంది. ఈ ప్రతిభ అంతా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహుళజాతి కంపెనీలకు ప్రోగ్రామింగ్, బ్యాంకింగ్, న్యాయ వ్యవస్థలు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో సేవ చేయడానికి ఉపయోగపడుతోంది. మనం మన సొంత ప్రతిభను ఇతరులకు సేవ చేయడానికి ధారపోస్తున్నాం' అని పేర్కొన్నారు. అంతేకాకుండా, పిట్రోడా మరికొన్ని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారత్ మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద కంపెనీని గానీ, ప్రపంచ స్థాయి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను గానీ సృష్టించలేదని చెప్పుకొచ్చారు. కనీసం మొబైల్ ఫోన్ల కోసం ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌ను కూడా తయారు చేయలేకపోయామన్నారు. ఇంత పెద్ద దేశానికి సొంత ఆపరేటింగ్ సిస్టమ్ లేకపోవడం నిజంగా సిగ్గుచేటని ఘాటుగా వ్యాఖ్యానించారు. పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సోషల్ మీడియా వేదికగా పిట్రోడా వ్యాఖ్యలకు ఖండించారు. దేశంలో తయారైన పలు ఆపరేటింగ్ సిస్టమ్‌ల పేర్లను ఆయన ప్రస్తావించారు. 'ముందుగా వాస్తవాలు తెలుసుకోండి. భారత్ వద్ద లినక్స్, మాయ ఓఎస్, ఫ్రైమ్ఓఎస్, భార్ఓఎస్, ఇండస్ ఓఎస్, చీఞ్ఞుఖ్ఖుత్‌బఎ ూూ వంటి స్వదేశీ ఆపరేటింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. అబద్ధాలతో భారత్‌ను కించపరచడమే కాంగ్రెస్ పని' అని ఆయన మండిపడ్డారు.ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూపీఐని భారత్ సృష్టించిందని, అది నేడు అనేక దేశాలకు ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. గ్లోబల్ టెక్నాలజీ రంగంలో భారత్ ఇప్పుడు 'నాయకత్వ' పాత్రకు చేరుకుందన్నారు. కరోనా కాలంలో భారత్ స్వదేశీ వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేసిందని, రక్షణ రంగంలో కూడా 'మేక్ ఇన్ ఇండియా' వేగంగా పుంజుకుంటోందని చెప్పారు. సామ్ పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గత రెండు ఏళ్లలో ఆయన చేసిన పలు కామెంట్స్ కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేశాయి. భారతదేశ వైవిధ్యాన్ని వివరిస్తూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీశాయి.

# హార్వర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లోని బిజినెస్ అండ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్, ఏఐ అండ్ టెక్ పాలసీ కాకస్ సంయుక్తంగా ఈ సింపోజియంను నిర్వహిస్తున్నాయి. 'ఏఐ యాజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ కంప్యూట్ పవర్: ఇంపాక్ట్ ఆన్ లివబిలిటీ ఒ వర్క్‌ఫోర్స్' అనే అంశంపై జరిగే ప్యానెల్ చర్చలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. డేటా సెంటర్లు, ఇంధన వ్యవస్థలు, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన ఏఐ విస్తరణకు అవసరమైన నైపుణ్యాల కల్పన వంటి అంశాలపై ఈ సెషన్‌లో చర్చిస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీ చొరవలో భాగంగా తెలంగాణలో 'ఏఐ సిటీ' నిర్మించాలన్న ప్రభుత్వ దార్శనికత, నాయకత్వానికి ఈ ఆహ్వానం ఒక గుర్తింపు అని సీఎంఓ పేర్కొంది. ఏఐ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో భూ కేటాయింపులు, విద్యుత్ మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల భాగస్వామ్యం వంటి అంశాల్లో రేవంత్ రెడ్డి పాలనా అనుభవం ప్రపంచ విధాన రూపకర్తలకు, పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల ఆధారిత అభివృద్ధిలో తెలంగాణ నాయకత్వానికి పెరుగుతున్న అంతర్జాతీయ గుర్తింపునకు ఈ ఆహ్వానం నిదర్శనమని చెప్పవచ్చు. ఇటీవల ముఖ్యమంత్రి అమెరికాలో పర్యటించినప్పుడు ఈ సింపోజియం నిర్వాహకులు ఆయనతో సమావేశమై ఈ కార్యక్రమం గురించి చర్చించారు.



# మూసీ ముసుగులో రియల్ దందా



మొదటిపేజీ తరువాయి..

రూ.3800 కోట్లతో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించామని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తీసుకొచ్చేందుకు అప్పట్లోనే డీపీఆర్ సిద్ధం చేశామని ఆయన గుర్తు చేశారు. నాడు ఏ ఒక్కరినీ రోడ్డున పడేయలేదని, ఎవరినీ వలసలు వెళ్లేలా చేయలేదని స్పష్టం చేశారు. బాపు ఘాట్ వద్ద ఉన్న మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాన్ని సందర్శించిన హరీశ్ రావు.. ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించి వారికి భరోసా కల్పించారు. మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు జి. సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు తదితర ముఖ్య నేతలతో కలిసి ఆయన బాధితులతో ముచ్చటించారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడి, బ్యాంకుల్లో అప్పులు తెచ్చి జీవితకాలపు పొదుపుతో ఇళ్లు కొనుక్కున్న మధ్య తరగతి ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే కూల్చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లేకుండా, ఫుల్ ట్యాంక్ లెవల్ సరిహద్దులు నిర్ధారించకుండా, కనీస పర్యావరణ అనుమతులు తీసుకోకుండా ఇళ్లు ఎలా కూలుస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. సామాజిక ప్రభావ మూల్యాంకనం చేయకుండా ఏకపక్షంగా ముందుకెళ్లడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. మూసీ నది ప్రక్షాళనకు బీఆర్ఎస్ పార్టీ ఏమాత్రం వ్యతిరేకం కాదని, కానీ ప్రక్షాళన పేరుతో పేద, మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేసి వారిని వలస జీవులుగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. అభివృద్ధి చేయాలనుకుంటే ఆక్రమణలు లేని ఖాళీ స్థలాల్లో చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

మూసీ ప్రాజెక్ట్ ముసుగులో లక్షల కోట్ల రూపాయల భారీ అవినీతికి అధికార పార్టీ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న హైడ్రా కూల్చివేతల నేపథ్యంలో ప్రజలు తీవ్ర భయాందోళనల్లో ఉన్నారని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఆ బాధిత కుటుంబాలకు పూర్తి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ అక్రమ కూల్చివేతల అంశాన్ని రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రముఖంగా ప్రస్తావిస్తామని, ప్రభుత్వ తీరు మారకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని హరీశ్ రావు హెచ్చరించారు.

# ఇండియాలో భారీ.. ఉగ్ర కుట్ర భగ్నం

మొదటిపేజీ తరువాయి..

నిందితులను అరెస్టు చేసిన సమయంలో వారి వద్ద నుంచి ఎనిమిది మొబైల్ ఫోన్లు, పదహారు సిమ్ కార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లతో సంబంధాలు పెట్టుకోవడానికి వారు వీటిని ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఢిల్లీలో కొద్దిరోజుల క్రితం "ఫ్రీ కాశ్మీర్" పేరుతో వెలసిన పోస్టర్ల వెనుక కూడా వీరి హస్తం ఉందన్న కోణంలో దర్యాప్తు సాగుతోంది.



ఆన్‌లైన్‌లో ఉగ్రవాదానికి మద్దతుగా వస్తున్న పోస్టులపై సైబర్ క్రైమ్ విభాగం నిఘా పెట్టడంతో ఈ ముఠా గుట్టు రట్టయింది. నకిలీ ధృవపత్రాలతో స్థానిక ఫ్యాక్టరీల్లో చేరిన వీరు, ఆయా ప్రాంతాల్లో అమాయక కార్మికుల్లో కూడా విషబీజాలు నాటే ప్రయత్నం చేశారా అన్నది దర్యాప్తు సంస్థలు ఆరా తీస్తున్నాయి. మరోవైపు, జమ్మూ కాశ్మీర్‌లోని సాంబా జిల్లాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మరొక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా అందులో పాకిస్థాన్ కంట్రీ కోడ్‌తో (o92) సేవ్ చేసి ఉన్న పలు ఫోన్ నెంబర్లు లభించాయి. తదుపరి విచారణ కోసం అతడిని స్థానిక రాఖా పోలీస్ పోస్ట్‌కు తరలించారు. ఆ నెంబర్ల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు, ఉగ్రవాద సంస్థలతో అతడికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. దేశ సరిహద్దుల్లో చొరబాట్లకు వీరు ఏమైనా సహకరిస్తున్నారా, స్థానికంగా వారికి ఎవరైనా ఆశ్రయం కల్పించారా అన్నది కూడా అధికారులు విచారిస్తున్నారు.

# ఐఎన్ఎస్ అరిదమన్..

మొదటిపేజీ తరువాయి..

సామర్థ్యాన్ని శిఖర స్థాయికి చేర్చనుంది. విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెసెల్ ప్రాజెక్టు కింద ఐఎన్ఎస్ అరిదమన్‌ను నిర్మించారు. 7,000 టన్నుల బరువున్న ఈ జలాంతర్గామి, ఇదివరకే సేవలు అందిస్తున్న ఐఎన్ఎస్ అరిహంత్, ఐఎన్ఎస్ అరిఘాత్ (6,000 టన్నులు) కంటే పెద్దది, శక్తిమంతమైనది. దీని బరువు పెరగడం వల్ల క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం కూడా గణనీయంగా పెరిగింది. పాత నౌకల్లో కేవలం నాలుగు వర్టికల్ లాంచ్ సిస్టమ్ ట్యూబ్‌లు ఉండగా, అరిదమన్‌లో వీటి సంఖ్యను ఎనిమిదికి పెంచారు. దీని ద్వారా ఒకేసారి 24 స్వల్ప శ్రేణి ఖ-15 సాగరిక (750 కి.మీ. పరిధి) క్షిపణులను లేదా 8 మధ్యంతర శ్రేణి ఖ-4 (3,500 కి.మీ. పరిధి) క్షిపణులను ప్రయోగించవచ్చు. భవిష్యత్తులో రానున్న 6,000 కి.మీ. పరిధి గల ఖ-5 క్షిపణులను కూడా మోసుకెళ్లేలా దీనిని రూపొందించారు. అరిదమన్‌కు 83 మెగావాట్ల సామర్థ్యం గల కాంపాక్ట్ లైట్ వాటర్ రియాక్టర్ శక్తిని అందిస్తుంది. ఇది చాలా తక్కువ శబ్దం (లో అకౌస్టిక్ సిగ్నేచర్) చేస్తుంది. దీంతో పాటు అనెకోయిక్ టైల్స్, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'ఉషస్', 'పంచేంద్రియ' వంటి అత్యాధునిక సోనార్ వ్యవస్థల వల్ల సముద్ర గర్భంలో శత్రు రాడార్లకు, సోనార్లకు చిక్కకుండా అత్యంత రహస్యంగా కదలగలదు. ఉపరితలంపై గంటకు 12-15 నాట్ల వేగంతో, నీటి అడుగున 24 నాట్ల వేగంతో ఇది ప్రయాణిస్తుంది.

# గ్రీన్ ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ నుంచి గోవాకు ఇక కేవలం 8 గంటల్లోనే చేరుకోవచ్చు. అవును.. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో గోవాకు చేరుకోవాలంటే 15 నుంచి 18 గంటల సమయం పడుతుంది. కానీ గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే కేవలం 8 గంటల్లోనే చేరుకోవచ్చన్నమాట. ప్రయాణ సమయం సగానికి సగం తగ్గనుంది. ఈ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. భారత్ మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే భూసేకరణ పనులను వేగవంతం చేసింది. ఇప్పటికే బెలగావి-రాయచూర్ మధ్య భూసేకరణ పనులు పూర్తవ్వగా.. సివిల్ పనులు కూడా మొదలయ్యాయి.హైదరాబాద్ నుంచి గోవాకు వేలమంది టూరిస్టులు వెళ్తూ ఉంటారు. గోవాలోని బీచ్‌లు, అక్కడి సందర్శనీయ ప్రాంతాలను చూసేందుకు వెళ్తుంటారు. ప్రస్తుతం రైల్వే, విమాన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇక రోడ్డు మార్గంలో వెళ్లే సౌకర్యం ఉన్నా ఎక్కువ సమయం పడుతుంది. దీంతో పాటు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎకనామిక్-10 కారిడార్ నిర్మించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. పనాజీ-బెలగావి-రాయచూరు-హైదరాబాద్ మార్గంలో ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ఉండనుంది. ప్రస్తుతం పనాజీ-హుబ్లీ- కొప్పల్-రాయచూర్-మహబూబ్ నగర్-హైదరాబాద్ మార్గంలో హైవే ఉండగా.. దీనికి ప్రత్యామ్నాయంగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు.రూ.12 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇది పూర్తయితే తెలంగాణ నుంచి గోవా, కర్ణాటకకు కనెక్టివిటీ మరింత పెరగనుంది. మొత్తం నాలుగు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రోడ్డును ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్నారు. హ్యామ్ విధానంలో దీనిని నిర్మిస్తుండగా.. ఈ కారిడార్ వల్ల సరుకు రవాణా మెరుగవ్వడంతో పాటు పర్యాటకం, రవాణా మెరుగుపడనుంది. హైదరాబాద్-గోవా మధ్య ప్రస్తుతం 700 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కంప్లీట్ అయితే 150 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు. దీని వల్ల సురుకు వేగవంతంగా రవాణా అవుతుందని, దీని వల్ల మరిన్ని పరిశ్రమలు వస్తాయని కేంద్రం చెబుతోంది.

# మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి..

పట్ల ఆకర్షితులై దేవుజీ జనజీవన స్రవంతిలో కలిసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తదితర వ్యూహాల కారణంగా సాయుధ పోరాటం కష్టతరంగా మారడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దేవుజీ లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీకి, అలాగే దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి తీవ్ర నష్టం వాటిల్లినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీసు యంత్రాంగం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని చెప్పవచ్చు. గత కొన్ని నెలలుగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో



మావోయిస్టుల ఏరివేతను ముమ్మరం చేశాయి. ముఖ్యంగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్లు, నిరంతర కూంబింగ్ కారణంగా మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడం కష్టంగా మారింది. అధునాతన ఆయుధాలు, డ్రోన్లతో పోలీసులు నిఘా పెంచడంతో అగ్రనేతలు ప్రాణభయంతో అజ్ఞాతంలో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. పీఎల్‌జీఏ చీఫ్ దేవా సహా పలువురు కీలక సభ్యులు భారీ ఆయుధాలతో లొంగిపోయిన సంఘటన పార్టీ శ్రేణుల్లో తీవ్ర నైరాశ్యాన్ని నింపింది. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ భవిష్యత్తుపై నమ్మకం కోల్పోయిన దేవుజీ పోలీసులకు లొంగిపోవడమే సురక్షితమైన మార్గంగా భావించారు. మూడు దశాబ్దాలకు పైగా అజ్ఞాతంలో ఉన్న దేవుజీ, దండకారణ్యంలో అనేక దాడులకు వ్యూహరచన చేశారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) కార్యకలాపాలను విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన తలపై ప్రభుత్వం భారీ రివార్డును కూడా ప్రకటించింది. అయితే, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల మద్దతు సన్నగిల్లడం, యువత సాయుధ పోరాటానికి ఆకర్షితులు కాకపోవడంతో దళాల్లో సభ్యుల సంఖ్య దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు వందలాది మందితో బలంగా ఉన్న పీఎల్‌జీఏ ప్రస్తుతం కేవలం కొద్దిమందికి మాత్రమే పరిమితమైంది. దీనికి తోడు అనారోగ్య సమస్యలు, సరైన వైద్యం అందకపోవడం లాంటివి ఆయన లొంగుబాటుకు ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. అహింసా మార్గంలో నడిచి సాధారణ జీవితం గడపాలనుకునే మావోయిస్టులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పదేపదే స్పష్టం చేస్తున్నారు. లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద భారీ ఆర్థిక సాయం, తక్షణ నగదు పంపిణీతో పాటు వారి భద్రతకు పూర్తి హామీ కల్పిస్తున్నారు. దేవుజీ లొంగుబాటు ద్వారా మిగిలిన అజ్ఞాత దళ సభ్యులకు కూడా ఒక స్పష్టమైన సందేశం వెళ్లినట్లయింది. ఇదే తరహాలో మరికొంతమంది కీలక నేతలు జనజీవన స్రవంతిలో కలిసే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వరుస లొంగుబాట్లతో తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల శకం దాదాపు ముగింపు దశకు చేరుకుందని పోలీస్ ఉన్నతాధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు అరెస్టు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కామారెడ్డి వెళ్లేందుకు రామచందర్ రావు ప్రయత్నిస్తుంటే.. అడ్డుకొని పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. శనివారం కామారెడ్డిలో భూవివాదానికి సంబంధించిన ఆరోపణలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూకబ్జా ఆరోపణలు చేయడంతో వివాదం మొదలైంది. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ ఎమ్మెల్యే సవాల్ విసరడంతో ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీగా నిరసనలకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవడంతో ఘర్షణ చెలరేగింది. ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ నేత కారును ధ్వంసం చేసి, దాడికి పాల్పడ్డారు. పరిస్థితి చేయిదాటడంతో పోలీసులు రంగప్రవేశం చేసి, లాఠీఛార్జ్ చేసి గుంపును చెదరగొట్టారు. ఇరువర్గాలకు చెందిన పలువురిని అరెస్టు చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కూడా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాంచందర్ రావు పర్యటన ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావించిన పోలీసులు, ఆయన్ను హైదరాబాద్‌లోనే హౌస్ అరెస్టు చేశారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967